

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా

సంపుటి : 7 సంచిక : 280 శుక్రవారం 11-09-2026 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 8 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్









# కక్ష సాధింపులకు కళ్లెం వేయండి



- కల్పిత మాటలతో కొట్లాటలు జరుగుతున్నాయి.
- రాజకీయ పార్టీలు సంయమనం పాటించండి.
- పరస్పర దాడుల వల్ల నష్టం వాటిల్లేది సామాన్యులకే.
- శాంతి భద్రతల రక్షణలో తల పట్టుకుంటున్న పోలీసులు.
- అక్రమ కేసులతో సాధించేది ఏముంది.
- దళితులను బూతులు తిడితే సహించేది లేదు.
- రాజకీయ నాయకులే బజారున పడుతున్నారు సామాన్యులు ఎంత.
- బీఆర్ఎస్ మహిళా నేత పావని గౌడ్ భాష మార్చుకోవాలి.
- రాజకీయ విమర్శలు రాజకీయాలకే పరిమితం అవ్వాలి.
- తెలంగాణలో దాడుల సంస్కృతికి దారి చూపుతుంది ఎవరు.
- మహిళా ఎమ్మెల్యేలను గౌరవించడం నేర్చుకోండి.
- డాక్టర్ బరిగెల శివ.

**హైదరాబాద్, జై భీమ్ డెస్క్:**
తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు చక్కబడాలని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వాడివేడిగా సాగుతున్న రాజకీయ పార్టీల మధ్య దాడులు,ఎక్కడికక్కడ పెరిగిపోతుండడంతో సామాన్య ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు.షెడ్యూల్ కులాలకు చెందిన దళితులను అవసరాలకు వాడుకొని అవమాన పరుస్తూ కించపరుస్తూ దిగజారి మాట్లాడుతున్న నేతల భరతం పడతామంటూ హెచ్చరించారు.దళితులను టార్గెట్ చేసుకొని అవసరాలకు వాడుకుని బూతులు తిడితే పాదరక్షలతో దేహశుద్ధి చేస్తామంటూ హెచ్చరించారు.ప్రతి రాజకీయ పార్టీలో దళితులు ఉన్నారని వాళ్లందరూ ఆయా పార్టీల బలబలాలను బలపరచడం కోసం ప్రయత్నిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో జరిగిన ధర్నాలు నిరసనల సందర్భంలో విరోచిత దాడిని ఎదుర్కొన్న శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మరోసారి సభ్యురాలు, పాటించిన ఓపికను సంయమనాన్ని ప్రతి ఒక్కరు పాటించి తీరాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రజల యోగ క్షేమాలు కోరుకోవాలనుకునే ప్రజాప్రతినిధులు తక్షణమే రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లను గొడవలను రాజకీయ వైరుధ్య దాడులను కట్టడి చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.ప్రజాప్రతినిధుల పలుకుబడిని కాపాడుకునేందుకు పార్టీల మధ్య దాడులు చేయించడం సరైనది కాదన్నారు.అటు కాంగ్రెస్ నేతలైన ఇటు బిఆర్ఎస్ నేతలైన, కార్యకర్తలు నాయకులు ప్రజల మేలు కోరుకోవాలి గాని ప్రజలను రాజకీయ నేతలను కార్యకర్తలను దాడులు చేసుకోమని ప్రోత్సహించడం ఏమాత్రం సరైనది కాదన్నారు. ఇరు పార్టీలలో స్థాయికి మించి విమర్శలు చేసే నాయకులు విపరీతంగా పెరిగిపోతున్నారని వాళ్ల వల్ల రాజకీయ పార్టీల ప్రయోజనాలు దెబ్బ తినడమే కాకుండా పరస్పల దాడులకు మార్గాలు ఏర్పడుతున్నాయని విమర్శించారు.సోషల్ మీడియాలో సృష్టించబడుతున్న అలజడులు ప్రజలను ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలను తప్పుదారి పట్టిస్తున్నాయని గుర్తు చేశారు.

**బూతు మాటలు బోకు దాడులు.**

దళితులపై రాక్షసులు అనే పదాలను ఎవరు సంబోధించిన వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని లేదంటే తీవ్రమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ హెచ్చరించారు.దళితులపై పనికిమాలిన నిందలు వేస్తూ వాటిని రాజకీయ నాయకులకు సహకారంగా సరిపోల్చి మాట్లాడడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.బూతు మాటలతో రెచ్చిపోతున్న నాయకులందరూ తెలంగాణ సమాజానికి ఏం సందేశం ఇద్దామని మాట్లాడుతున్నారు అంటూ సూటిగా నిలదీస్తారు.మహిళలు రాజకీయ నాయకులు పురుషులు అందరూ ఏ విధమైనటువంటి భేదం లేకుండా బూతు పదజాలంతో రెచ్చిపోవడం అనేది రాజకీయరుబాబుగా భావిస్తున్నారన్నారు.అసెంబ్లీలో మాటల యుద్ధమే కాకుండా అబద్దాలతో కూడిన సందేశాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఒకరిని ఒకరు దూషించుకోవడం తిట్టుకోవడం ఒకరి చరిత్రపై మరొకరు దాడి చేయడం ఇలా ప్రస్తావిస్తూ పోగా రాజకీయ నాయకుల మునుపటి స్థితి మొదలుకొని నేటి వరకు వాళ్ల జీవితాల్లో జరిగినటువంటి రాజకీయ ఎత్తు పల్లాలను ఆర్థిక లావాదేవీలను అక్రమ సంపాదనలను ప్రస్తావించుకుంటూ ఒకరిపై ఒకరు నిందలు వేసుకొని రాష్ట్ర రాజకీయాలను దిగజారుస్తున్నారని మండిపడ్డారు.రాజకీయాలు అన్నాక విమర్శలు ప్రతి విమర్శలు సర్వసాధారణమని ప్రస్తుతం జరుగుతున్న రాజకీయాల్లో అలాంటి విమర్శలు కాస్త అదుపుతప్పుతున్నాయని బూతు పదజాలంతో రెచ్చిపోతే గాని రాజకీయాలకు పనికిరావడం లేదంటూ రాజకీయ నాయకులు మాట్లాడుతున్న భాషపై తీవ్రంగా విరుచుకుపడ్డారు.పావని గౌడ్ అనే మహిళ బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న సందర్భంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసముంటున్న ఫామ్ హౌస్ ను వెయ్యి డబ్బులతో ముట్టడించడానికి వచ్చిన రాజకీయ నాయకులను దళితులను దుర్భాషలాడడం రాజకీయ వర్గాల్లో తీవ్రమైన కలవరం రేపిందని అదే సందర్భంలో కొన్ని వర్గాలు తనపై కేసు పెట్టాలంటూ ముందుకు రావడం రాజకీయ అధిపత్యపు దాడిలో భాగమన్నారు. మరోవైపు ధర్నా జరుగుతున్న సందర్భంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీనియర్ నేత హరీష్ రావు పోలీస్ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించారని మహిళా ఉద్యోగులను అవమానకరంగా మాట్లాడుతూ అసభ్యకరంగా తాకారని వాళ్ళందరితో మహిళా మంత్రి దనసరి అనసూయ(సీతక్క)పరామర్శతో కూడిన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వాళ్లతో మాట్లాడి తదనంతరం చర్యల కోసం ఆదేశించినట్లు సిబ్బంది ఇచ్చిన పిటిషన్ ఆధారంగా కేసు నిర్వహిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తుందన్నారు.మరోవైపు మాపై దాడి జరిగిందని బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు మహిళ శాసనసభ్యులు ఆధారాలతో స్వయంగా వెళ్లి సంబంధిత పోలీస్ స్టేషన్లో వినతి పత్రాలు సమర్పించి చర్యలు తీసుకోవాలని తెలియజేయగా అదే పోలీస్ స్టేషన్లో వినతి పత్రాలు ఇచ్చిన మహిళా శాసనసభ్యులపై కేసు నమోదు చేసినట్లు బీఆర్ఎస్ పార్టీ నేత హరీష్ రావు స్వయంగా అసెంబ్లీలో లేవనెత్తడం రాష్ట్ర ప్రజలను విపరీతమైన ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు.సోషల్ మీడియా సాక్షిగా ఫేక్ వీడియోలు ఫేక్ ఫోటోలు సృష్టించి హరీష్ రావు,కేటీఆర్ పై కేసులకు ఉపక్రమించడం రాజకీయ వర్గాల్లో ఎక్కడలేని వ్యతిరేకత వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కక్ష సాధింపులకు పాల్పడుతూ టిఆర్ఎస్ ప్రధాన నేతలపై కేసులు పెట్టిస్తుందని అదే సందర్భంలో టిఆర్ఎస్ మహిళా నేతలు పెట్టుకున్న వినతి పత్రాలకు తగిన చర్యలు తీసుకోవాల్సిన పోలీస్ అధికారులు సందర్భం లేకుండా మహిళా శాసనసభ్యులపై కేసులు పెట్టారంటూ హరీష్ రావు గంభీర స్వరంతో ఎదురు తిరగడం తెలంగాణ ప్రజలు చూస్తున్నారు అన్నారు.ఏఐ ఆధారంగా కల్పిత ఫోటోలు కల్పిత వీడియోలు కల్పిత మాటలు సృష్టిస్తూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం ఒకరిపై మరొకరు సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలతో కూడిన నిందలు వేసుకోవడం ఒకరిపై మరొకరు కేసులు పెట్టుకోవడం దాడులకు పాల్పడడం రాష్ట్ర రాజకీయాలకు ఏమాత్రం మంచిది కాదని హెచ్చరించారు.రాజకీయాల్లో బూతులు మాట్లాడుకోవడం మానేయాలని లేనియెడల బూతులు మాట్లాడుతున్న రాజకీయ నాయకులను రాష్ట్ర ప్రజలు తీవ్రంగా చీదరించుకుంటూ పనికిమాలిన నాయకులుగా పరిగణించే ఆస్కారం ఉంటుందని గుర్తు చేశారు.

**అరిగోస పడుతున్న పోలీసులు.**

తెలంగాణ రాష్ట్రంలో.. మిగతా 4లో..



## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఉద్యోగులు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**
నగరంలో ఇద్దరు ఉద్యోగులు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. సెక్రటేరియట్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఆనందేసి రాఘవేందర్, పరిశ్రమ భవన్లో సీనియర్ అసిస్టెంట్ మేడి వినోద్ రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్హ్యాండెడ్గా చిక్కారు. సీఎం ఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.2 లక్షల మెడికల్ రీయింబర్స్మెంట్స్ చెక్ కోసం సదరు ఉద్యోగులను సంప్రదించగా అందుకు ఇద్దరు లంచం డిమాండ్ చేశారు. మొదటి విడతగా రాఘవేందర్ రూ.5 వేలు తీసుకోగా మలి విడతగా సీనియర్ అసిస్టెంట్ మేడి వినోద్ రూ. లక్షా తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఇద్దరిపై కేసు నమోదు చేసి నాంపల్లి జుడిషియల్ కోర్టులో హాజరు పరిచామని ఏసీబీ అధికారులు వివరించారు.

## తీన్మార్ మల్లన్న తప్పుగా మాట్లాడుతున్నారు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**
తనను, రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరుస్తూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేశారంటూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహించారు. రెడ్లకు నీతి, జాతి లేదని మల్లన్న తప్పుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీగా ఉన్న వ్యక్తి అలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సభకు తాను వెళ్తే ఎలా తప్పవుతుందని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి సభకు తాను వెళ్లడాన్ని మల్లన్న జీర్ణించుకోలేకపోతున్నారని రాజగోపాల్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఎప్పుడు తమ జిల్లాకు వచ్చినా తాను వెళ్లానని, నల్గొండ సభ రోజు అందుబాటులో లేకపోవడంతో హాజరు కాలేకపోయానని చెప్పారు. అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రి వద్దకు వెళ్తానని, అంత మాత్రాన మంత్రి పదవి కోసం కుమ్మక్కైనట్లా? అని సూటిగా ప్రశ్నించారు. తనకు మంత్రి పదవి ఇచ్చేది ఏఐసీసీ అని, తన రాజకీయ జీవితాన్ని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ చేతిలో పెట్టినట్లు చెప్పుకొచ్చారు.కాగా, ఈ నెల 5న నకిరేకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఉద్దేశిస్తూ రెడ్డి సామాజిక వర్గానికి నీతి, జాతి లేదంటూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పలు జిల్లాల రెడ్ల సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ మేరకు చౌటుప్పల్



రెడ్డి సంక్షేమ సంఘం తీవ్రంగా స్పందించింది. గురువారం నాడు చౌటుప్పల్ డీఎస్పీకి ఆ సంఘం నేతలు వినతిపత్రం సమర్పించారు. రెడ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మల్లన్నపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీని కోరారు.అదేవిధంగా వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్లో తీన్మార్ మల్లన్నపై రెడ్డి సంఘం నేతలు ఫిర్యాదు చేశారు. సామాజిక మాధ్యమాలు, బహిరంగ సభల్లో తమ సామాజిక వర్గాన్ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన మల్లన్నను ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దీంతో ఈ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారింది.

## డీఎస్సీ-2025 నియమకాల్లో జరిగిన అక్రమాలు..?

**అమరావతి, జై భీమ్ న్యూస్ :**



ఏపీ కూటమి పాలనలో గత యేడాది నిర్వహించిన డీఎస్సీ-2025 నియమకాల్లో జరిగిన అక్రమాలు తవ్వే కొద్ది మరిన్ని వాస్తవాలు బయటపడుతున్నాయని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. తాడే పల్లి కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని రోజులుగా డీఎస్సీ అక్రమాలపై ఎన్నో ప్రశ్నలు, అను మానాలు వ్యక్తం చేసినా గాని సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ నుంచి సమాధానం రావడం లేదని ఆరో పించారు. స్కాం జరిగిందని వ్యక్తులు, సోషల్ మీడియా ఆధారాలతో చూపిస్తే చంద్రబాబుకుకు అమాంతం బీపీ పెరిగిపోతుందని పేర్కొన్నారు.స్పోర్ట్స్ కోటాలో పరీక్ష లేకుండానే 372 మందికి ఉద్యోగాలు కట్టబెట్టారని, అందుకోసం ప్రత్యేక జీవోలు విడుదల చేసి రిక్రూట్మెంట్ అయ్యాక ఆ జీవోలు మార్చివేశారని ఆరోపించారు. కొడుకు నారా లోకేశ్ను కాపాడుకోవాలనే ఆరాటంలో నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి స్కామ్ల వల్లే కాక్రోచ్ పార్టీలు పుట్టుకొస్తున్నాయని వెల్లడించారు. చంద్రబాబు కుంభకోణాల చరిత్రలో డీఎస్సీ స్కామ్ అనేది ఓ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు.



# పల్నాడు జిల్లాలో భారీ చోరీ..

**పల్నాడు జిల్లా, జై భీమ్ న్యూస్ :**

పల్నాడు జిల్లాలో భారీ చోరీ తీవ్ర కలకలం రేపుతోంది. యడ్లపాడులో తాళం వేసి ఉన్న ఓ ఇంటిని టార్గెట్ చేసిన దుండగులు.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు పగలగొట్టి లోపలికి చొరబడ్డారు. బంగారం, వెండి ఆభరణాలతో పాటు నగదును అపహరించుకెళ్లారు. చోరీకి గురైన మొత్తం సొత్తు విలువ సుమారు రూ.75 లక్షలు ఉంటుందని ప్రాథమికంగా తెలుస్తోంది. యడ్లపాడుకు చెందిన పార్వతి.. వ్యక్తిగత పనుల నిమిత్తం హైదరాబాద్ వెళ్లినట్లు సమాచారం. ఇంటికి తాళాలు వేసి ఉండటాన్ని గమనించిన దుండగులు.. ఇదే అదనుగా భావించి ఇంట్లోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది.ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి వెళ్లిన దుండగులు బీరువాలు, ఇతర ప్రదేశాల్లో భద్రపరిచిన విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. 46 సవర్ల బంగారం, 5 కిలోల వెండి ఆభరణాలు, రూ.50 వేల నగదు చోరీకి గురైనట్లు సమాచారం. ఈ చోరీలో సుమారు రూ.75 లక్షల విలువైన ఆస్తి మాయమైనట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. పోలీసుల దర్యాప్తు పూర్తి అయి.. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు, స్వాధీనం చేసుకున్న ఆధారాల ఆధారంగా అసలు చోరీ అయిన సొత్తు విలువపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.హైదరాబాద్ నుంచి తిరిగి వచ్చిన పార్వతికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉండటాన్ని చూసి అనుమానం వచ్చింది. లోపలికి వెళ్లి పరిశీలించగా బంగారం, వెండి ఆభరణాలు, నగదు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న యడ్లపాడు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ఇంటిని పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రంగంలోకి దించి ఆధారాలను సేకరించారు. చోరీ జరిగిన ప్రాంతంతో పాటు పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పోలీసులు పరిశీలిస్తున్నారు.దుండగుల కదలికలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు ముందు, తర్వాత అనుమానాస్పదంగా సంచరించిన వ్యక్తులు, వాహనాల వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. సీసీటీవీ కెమెరాల ఫుటేజీతో పాటు ఘటనాస్థలంలో లభించిన ఆధారాల ఆధారంగా నిందితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. భారీ మొత్తంలో బంగారం, వెండి, నగదు చోరీకి గురైన నేపథ్యంలో పోలీసులు కేసును సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. నిందితులు ముందుగా ఇంటిని రెక్కీ చేశారా.. బాధితురాలు హైదరాబాద్ వెళ్లిన విషయం వారికి ఎలా తెలిసింది.. చోరీలో స్థానికుల ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణాల్లోనూ కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.. త్వరలోనే నిందితులను గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం..



**అమరావతి, జై భీమ్ న్యూస్ :**

ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రేపు, ఎల్లుండి ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలకు అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి జిల్లాల్లో మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అలాగే, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు అవకాశం ఉంది.దీనికి ముందు గురువారం విశాఖ, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం జిల్లాలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆరెంజ్ అలెర్ట్ జారీచేసింది. ఆయా జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు, గంటకు 40 నుంచి 50కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీంతో ఉత్తరాంధ్ర జిల్లాలలో ఉష్ణోగ్రతలు కొంతమేర తగ్గాయి. ఆకాశం మేఘావృతమై ఉండటంతో కాస్త ఉపశమనం లభించింది.గత రెండు మూడు రోజులుగా రాష్ట్రంలో పొడివాతావరణం కనిపిస్తోంది. ఉష్ణోగ్రతలు వేసవి కంటే అధికంగా నమోదవుతున్నాయి. రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో వాతావరణం ఉక్కపోతగా ఉంటోంది. అల్పపీడనం ఏర్పడటంతో వర్షాలు కురిసి వాతావరణం చల్లబడే అవకాశం ఉంది. ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనానికి అనుబంధంగా సముద్ర ఉపరితలానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఆవర్తనం కొనసాగుతోంది. కాగా, ఈ అల్పపీడన ప్రభావం పొరుగున ఉన్న ఒడిశాపై ఎక్కువగా ఉంటుందని అంచనా వేశారు. గురువారం రాత్రి బాలేశ్వర్, భద్రక్ సహా పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న భారత వాతావరణ విభాగం.. రెండ్ అలర్ట్ జారీచేసింది.ఏపీలోని 9 జిల్లాల్లో రేపు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది..

# ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్లో జరిగిన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడం వంటి అంశాలపై చర్చించారు. అలాగే ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యాచరణపైనా చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా శాసనసభను సజావుగా సాగనివ్వకుండా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కుట్ర చేసిందని సీఎం రేవంత్ ఆరోపించారు. ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన అసెంబ్లీ కార్యకలాపాలను అడ్డుకునే వ్యూహం రూపొందించారని విమర్శించారు. అధికారం కోల్పోయినా వారు అహంకారం వీడలేదని మండిపడ్డారు. పోలీసు సిబ్బందిలో కేటీఆర్‌కు తాను కనిపించినట్టు ఉన్నానని, అంత ఆక్రోశంతో వారిపై ఆయన దాడులు చేశారని పేర్కొన్నారు. పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులపై అనుచితంగా వ్యవహరించారని, మహిళా అధికారుల ఎదుట చొక్కాలు విప్పి ఇబ్బంది కలిగించారని మండిపడ్డారు. శాసనసభాపతినీ అత్యంత అభ్యంతరకరంగా దూషించారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నుంచి రాజకీయంగా ఎదిగి ఆ పార్టీకి నష్టం చేకూర్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని సీఎం విమర్శించారు. కాంగ్రెస్ అవకాశం ఇవ్వకపోతే సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగేవారా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కుట్రలను బలంగా తిప్పికొట్టి ప్రభుత్వానికి అండగా నిలిచారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను రేవంత్ రెడ్డి అభినందించారు.ఎమ్మెల్యేల వ్యక్తిగత పనితీరు వారి రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేస్తుందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. 'మీ ప్రవర్తన రెండోసారి గెలుపుపై ప్రభావం చూపుతుంది. మీ వ్యక్తిగత పనితీరే గెలుపు, ఓటములను నిర్ణయిస్తుంది' అని హితవు పలికారు. ఈ సందర్భంగా శాసనసభలో చురుగ్గా పాల్గొని ప్రజా సమస్యలను ప్రస్తావించాలని సూచించారు. అసెంబ్లీ జరిగే అన్ని రోజుల్లో సభ్యుల హాజరు సంపూర్ణంగా ఉండాలని, నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సభలో ప్రస్తావించాలని ఆదేశించారు. ప్రజలు అప్పగించిన పదవిని సక్రమంగా వినియోగించుకోకపోతే రాజకీయ భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు.దేశానికి తెలంగాణ చేపట్టిన కులగణన ఒక రోల్ మోడల్‌గా నిలిచిందని ముఖ్యమంత్రి అన్నారు.

తెలంగాణ నమూనాలో దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేపట్టేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యేలకు సూచించారు. ఎస్ఐఆర్ పేరు తో ఓట్లు



తొలగించే కుట్ర జరుగుతోం దని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యేగా మరోసారి గెలవాలని భావించే ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పరిరక్షణ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. దేశంలో వయోజనుల జనాభా 103 కోట్లుగా ఉంటే ఓటర్ల జాబితాలో 88 కోట్ల మంది మాత్రమే ఉన్నారని ఆరోపించారు. ఈ లెక్కలతో భారీగా ఓట్లు గల్లంత య్యాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, దీనిపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమా లను ప్రజలకు వివరించేందుకు సభ నిర్వహి స్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. వెయ్యి రోజుల పాలనలో పార్టీ ఎమ్మెల్యేలు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో చేపట్టిన కార్యక్ర మాలను దేశంలో ఎక్కడా లేని విధంగా ముందుకు తీసుకెళ్లామని, వాటి ఫలితాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మె ల్యేలకు సూచించారు. ఇదిలా ఉండగా.. సభ్యులం దరికీ వెసులుబాటు కల్పించేలా అత్యంత చారిత్రక భవనంలో శాసన మండలి నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అసెంబ్లీలో సెంట్రల్ హాల్‌ను ప్రారంభించి దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టుకున్న విషయాన్నీ సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రస్తావించారు.

# నమ్మినవాళ్లే మోసం చేశారు..?



**అమరావతి, జై భీమ్ న్యూస్ :**

వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ కార్యకర్తల సమావేశంలో ఎమోషనల్ అయ్యారు. ఇటీవల తన మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) వైసీపీని వీడి.. తెలుగుదేశం పార్టీలో చేరిన నేపథ్యంలో ఆయన తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. గురువారం గరివిడి మండలంలోని చీపురుపల్లిలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు రావడంతో బొత్స సత్యనారాయణ కంటతడి పెట్టుకున్నారు. చీపురుపల్లి నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలతో బొత్స సత్యనారాయణ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు మజ్జి శ్రీనివాసరావుతో కలిసి పార్టీ కార్యక్రమాల్లో పనిచేసిన రోజులను.. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసినట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో బొత్స సత్యనారాయణ ఒక్కసారిగా భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నారు. నమ్మినవాళ్లే మోసం చేశారు అంటూ ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అక్కడున్న కార్యకర్తలు, నాయకులు బొత్సను ఓదార్చారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ కావడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇక.. భావోద్వేగానికి గురైన బొత్స సత్యనారాయణ ఆ తర్వాత తనను తాను సముదాయించుకుని కార్యకర్తలకు ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం, వెళ్లడం సహజమేనని.. పార్టీ మాత్రం శాశ్వతమని వ్యాఖ్యానించారు.కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచే కార్యకర్తలే నిజమైన బలమని పేర్కొంటూ.. వైసీపీని బలోపేతం చేసేందుకు అందరూ కలిసి పనిచేయాలని బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాల కోసం పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. రాజకీయాల్లో విలువలు తగ్గిపోతున్నాయని.. జరుగుతున్న పరిణామాలను తాను గమనిస్తున్నానని బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. రాజకీయాలు శాశ్వతం కాదని, రాజకీయాల కోసం విలువలను వదులుకోకూడదన్నదే తన అభిప్రాయమని చెప్పారు.

**కార్యకర్తల ముందు కంటతడి పెట్టిన బొత్స..**

మజ్జి శ్రీనివాసరావు వైసీపీని వీడి టీడీపీలో చేరడం వెనుక బొత్స కుటుంబంలో, రాజకీయంగా ఇద్దరి మధ్య నెలకొన్న విభేదాలు కారణమన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఈ అంశంపై ఇరువైపుల నుంచి వచ్చిన వాదనలను అధికారికంగా ధృవీకరించాల్సి ఉంది. టీడీపీలో చేరడానికి ముందు మజ్జి శ్రీనివాసరావు విజయనగరం జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా.. భీమిలి నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వహించారు. పార్టీ కార్యక్రమాల్లో బొత్స సత్యనారాయణతో కలిసి ఆయన చురుగ్గా పనిచేశారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బొత్స సత్యనారాయణ.. తన కుమార్తె అనూషను జడ్పీ చైర్‌పర్సన్ అభ్యర్థిగా బరిలోకి దించాలని భావిస్తున్నట్లు గతంలో ప్రకటించినట్లు సమాచారం. మరోవైపు.. మజ్జి శ్రీనివాసరావు తన కుమార్తె సిరి సహస్రను ఆ పదవికి పోటీ చేయించాలని భావించినట్లు ప్రచారం జరిగింది. ఈ విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయభేదాలు ఏర్పడ్డాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్న తనతో సంప్రదించకుండానే నిర్ణయం తీసుకున్నారన్న అసంతృప్తితో మజ్జి శ్రీనివాసరావు పార్టీకి దూరమయ్యారన్న ప్రచారం కూడా ఉంది. అయితే ఆయన తన రాజీనామా లేఖలో వ్యక్తిగత కారణాలను ప్రస్తావించినట్లు సమాచారం.వైసీపీకి రాజీనామా చేసిన అనంతరం మజ్జి శ్రీనివాసరావు తన కుమార్తెతో కలిసి టీడీపీలో చేరారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో ఆయన పసుపు కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలనే ఉద్దేశంతోనే టీడీపీలో చేరినట్లు చిన్న శ్రీను తెలిపారు. కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని.. చంద్రబాబు, లోకేశ్ నాయకత్వంలో పనిచేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. వైసీపీ నుంచి మరికొందరు నేతలు కూడా టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు.అదే సమయంలో చిన్న శ్రీనుకు టీడీపీలో కీలక బాధ్యతలు దక్కే అవకాశం ఉందన్న చర్చ కూడా పార్టీలో సాగుతోంది. ఆయన కుటుంబ రాజకీయ భవిష్యత్తుపైనా పార్టీ మార్పు ప్రభావం చూపుతుందా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మొత్తంగా మేనల్లుడు పార్టీ మారిన నేపథ్యంలో బొత్స సత్యనారాయణ కార్యకర్తల సమావేశంలో కంటతడి పెట్టడం విజయనగరం రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. అయితే బొత్స-మజ్జి శ్రీనివాసరావు మధ్య విభేదాలకు సంబంధించిన ప్రచారంలో ఉన్న అంశాలను అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది.బొత్స సత్యనారాయణ భావోద్వేగానికి గురైన సందర్భంలో మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు వైసీపీని వదిలి టీడీపీలో చేరిన విషయం మీ అభిప్రాయంలో రాజకీయ కుటుంబాల్లో పార్టీ మార్పులు ఎలా ప్రభావం చూపుతాయో వేచ్చిచూడల్సిందే..

# కక్ష సాధింపులకు కళ్లెం వేయండి

మొదటిపేజీ తరువాయి

మరోరకమైన కొత్త దాడి శ్రీకారం చుట్టబడిందని అందులో బిజెపి పార్టీకి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు అత్యంత ప్రజాదరణ కలిగిన కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారి ముందే తలబాదుకోవడం ఆశ్చర్యాన్ని రేపిందన్నారు.బండి సంజయ్ తలను చేతులను గట్టిగా పట్టుకొని తనకు ఏమాత్రం గాయం కాకుండా పట్టుబడి ఆపిన పోలీస్ అధికారి ఓపికకు చేతులెత్తి మొక్కలన్నారు.నాయకులే ఇలా ప్రవర్తిస్తే కార్యకర్తలు ప్రజలు ఏ విధంగా ప్రవర్తిస్తారో రాజకీయ నాయకులే పరీక్షించుకోవాలన్నారు.రాష్ట్ర ప్రయోజనాలను రాష్ట్ర రాజకీయ విలువలను కాపాడాలనే బలమైన విశ్వాసం కలిగిన నాయ కులందరు దాడులు చేయడం మాని బూ తులు తిట్టడం మాని రాష్ట్ర ప్రజల ప్రయో జనాల కొరకు పాటుపడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్,బిజెపి ఇలా అన్ని పార్టీలు రాజకీయ ఆధిపత్యం కోసం పోలీస్ వ్యవస్థపై,ప్రభుత్వ అధికారులపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తూ దాడులతో రెచ్చిపోతున్నారని ఏది ఏమైనా ప్రజా సంక్షేమం కొరకు అహర్నిశలు పనిచేస్తున్న పోలీసు వ్యవస్థ రాజకీయ నాయకుల కక్ష సాధింపుల్లో నిందలు మోయాల్సి వస్తుందన్నది పచ్చి నిజమన్నారు.అధికార వర్గానికి సహకరిస్తున్నారని పోలీసులపై నిందలు వస్తుండగా అవన్నీ ప్రభుత్వ వర్గానికి బలం చేకూర్చడం కోసం కొంతమంది మంత్రులు ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోం శాఖ మంత్రిగా ఉంటూ తనకు గిట్టని వాళ్లపై కేసులు పెట్టిస్తున్నాడని వాటి వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం విలువలన్నీ అడుగంటిపోయే ఆస్కారం లేకపోలేదు అన్నారు.నిజాయితీగా విధులు నిర్వహి స్తున్న సీనియర్ పోలీస్ అధికారులు కూడా రాజకీయ దాడులపై కొన్ని సందర్భాల్లో అపనిందలు మోయాల్సి వస్తుందని అలా ంటివి సంభవించకుండా ఉండాలి అంటే మొదటగా రాజకీయ నాయకులు రాజకీ య పార్టీలు ఒకరికి ఒకరు దాడులు చేసుకోకుండా సమయనం పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా రాష్ట్రా న్ని సరైన మార్గంలో కాపాడుకునే ప్రయ త్నం చేస్తూ ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు.దాడులకు ప్రతి దాడులు బూతులకు ప్రతి బూతులు ధర్నాలకు ప్రతి ధర్మాలు ఇలా అన్నింటిలో ఒకరిని మించి ఒకరు పోటీపడుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరిం చారు.చివరకు రాజకీయ అండతో పోలీ సులపై దాడులకు పాల్పడుతూ పోలీసుల ను నెట్టివేస్తూ పోలీసులపై దుర్భాష లాడుతున్న రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు లేకపోలేదన్నారు.అదే సంద ర్భంలో పోలీస్ వర్గాలు అన్ని పార్టీలకు సమన్యాయాన్ని కల్పించడం పోయి అధి కార వర్గానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ప్రతిపక్షాలను చిన్న చూపు చూడడమే కాకుండా అణిచివేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రతిపక్షాల విమర్శలు రాష్ట్రవ్యాప్తంగా మారి మోగిపోతున్నాయన్నారు.తక్షణమే రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్ల పట్ల అన్ని పార్టీల రాజకీయ నాయకులు వాళ్ల వాళ్ల కార్యకర్తలకు వాళ్ళ వాళ్ళ నాయకులకు తెలంగాణ ప్రజలకు సంయమనం పాటించడం కోసం శాంతి భద్రతలను నెలకొల్పబడే విధంగా బహిరంగ ప్రకటనలు చేయాల్సిన అత్యవసరం ఏర్పడిందన్నారు. లేనియెడల రాష్ట్రంలో అక్కరకు రాని దాడులన్నీ విచ్చలవిడిగా పెరిగిపోగలవని హెచ్చరించారు.





## శక్తి సదన్-స్వాధార్ గృహ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**హన్మకొండ, 10 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

నగరంలోని శక్తి సదన్--స్వాధార్ గృహ్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గృహ్‌లో ఆశ్రయం పొందుతున్న ఇన్‌మేట్స్‌తో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శక్తి సదన్‌లో నిర్వహిస్తున్న అడ్మిషన్స్ రిజిస్టర్, స్టాఫ్ రిజిస్టర్, ఇన్‌మేట్స్ అటెండెన్స్ రిజిస్టర్‌తో పాటు ఇతర రికార్డులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఇన్‌మేట్స్‌కు అందిస్తున్న కంప్యూటర్ శిక్షణ, టైలరింగ్ వంటి వృత్తి విద్యా కోర్సుల గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే ఇన్‌మేట్స్‌కు అందిస్తున్న భోజన మెనూ, తాగునీటి సరఫరా, నీటి నాణ్యత తదితర అంశాలపై సిబ్బందిని ఆరా తీశారు. గృహ్‌లో అందుతున్న వసతులు, సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఇన్‌మేట్స్‌తో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ చదువులను పూర్తి చేసుకోవాలని సూచించారు. చదువు పూర్తయిన అనంతరం తగిన ఉపాధి అవకాశాలు కల్పించి, వారు స్వయం సమృద్ధి సాధించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ తనిఖీలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. విశ్వజా, ఈ.ఓ. ఆశాదేవి, శక్తి సదన్ సూపరింటెండెంట్ శైలజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**





**ములుగు, 10 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. గురువారం ములుగు మండలం బండారుపల్లిలోని తెలంగాణ గురుకుల పాఠశాల (బాలుర), జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, భోజనశాల, వసతిగృహం, పాఠశాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల హాజరు, బోధనా విధానం, భోజన పట్టిక, వంట సరుకుల నిల్వలు, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్య, భద్రతపై అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, వంటశాల, భోజనశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పాఠ్యాంశాల బోధన, భోజనం, వసతిగృహ సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయులు నిరంతరం పరిశీలించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారి విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాలు ఎన్ని ఉన్నా జీవించి సాధిద్దాం

**- డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ అప్పయ్య**
**- మానసిక సమస్యలను దాచుకోవద్దు.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పంచుకోండి**

**హన్మకొండ, 10 సెప్టెంబర్, జై భీమ్ న్యూస్:** ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా సిద్దాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆత్మహత్యల నివారణ, మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుటుంబ సంక్షేమ, ఆరోగ్య శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచనలతో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న విద్యాసంస్థల్లో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సిద్దాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. కష్టాలు ఎన్ని ఎదురైనా ఆత్మవిశ్వాసంతో వాటిని అధిగమించి జీవితంలో ముందుకు సాగాలని, ప్రతి జీవితం ఎంతో విలువైనదని తెలిపారు. చదువులో ఒత్తిడికి గురికాకుండా క్రమశిక్షణతో చదువుకోవాలని, ప్రతిరోజు హోంవర్క్‌ను అదే రోజు పూర్తి చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ఎవరైనా ఒంటరిగా ఉండటం, తమలో తాము మాట్లాడుకోవడం, నిరాశకు లోనవడం లేదా మానసిక ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు గమనిస్తే వాటిని దాచుకోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో పంచుకోవాలని కోరారు. సమస్యలను మనసులో దాచుకోకుండా మాట్లాడుకోవడం ద్వారా వాటికి పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని చెప్పారు. అవసరమైన సమయంలో మానసిక ఆరోగ్య సహాయం కోసం 14416, 104 టోల్‌ఫ్రీ సేవలను వినియోగించుకోవాలని విద్యార్థులకు వివరించారు. మాట్లాడుదాం.. వినుదాం.. అండగా నిలుద్దాం.. ప్రాణాలను కాపాడుదాం అనే సందేశంతో ఆత్మహత్యల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డాక్టర్ అప్పయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్.సి.డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మురళి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## భావితరాలకు స్ఫూర్తిదాయకం వీరనారి చాకలి ఐలమ్మ

**- మహిళా సాధికారత, సామాజిక న్యాయం దిశగా ప్రభుత్వం కృషి**
**- కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి**

**వరంగల్, 10 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం న్యూ శాయంపేట జంక్షన్‌లోని ఆమె విగ్రహానికి కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అధికారులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ కేవలం ఒక వర్గం కోసం మాత్రమే కాకుండా రైతులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన వీరవనితగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూనే అన్యాయానికి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం మహిళా సాధికారత, ఆత్మగౌరవం, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఆమె చూపిన ధైర్యం, తెగువ, ఆత్మవిశ్వాసాన్ని నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. పోరాట యోధుల త్యాగాలను, వారి చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని గుండు సుధారాణి తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, వారిని కోటీశ్వరులుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం వివిధ కార్యక్రమాల ద్వారా చేయూత అందిస్తోందన్నారు. చాకలి ఐలమ్మ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని, ఆమె స్ఫూర్తిని నేటి తరానికి అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల అదనపు కలెక్టర్లు వై.వి. గణేష్, ఎల్. కిషోర్ కుమార్, ఎన్. రవి, వరంగల్ ఆర్డీవో సుమ, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు పుష్పలత, లక్ష్మణ్, మత్స్య శాఖ అధికారి శ్రీపతి, డాక్టర్ మధుచందర్, మాజీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్ చీకటి ఆనంద్‌తో పాటు మున్సిపల్, కుడా, ఇతర శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందిస్తున్న డీఈఓ

**ఐనవోలు (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పున్నేలు క్రీడాకారులకు ఫిజికల్ డైరెక్టర్ కిషన్ ని అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్ సెప్టెంబర్ 6 2026 రోజున జిల్లా స్థాయి యోగా ఛాంపియన్షిప్ 2026 పోటీలలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైన జడ మానస, పత్రి రాజేందర్, ఇరుమండ్ల హర్షవర్ధన్. సెప్టెంబర్ 11, 12. 2026 రోజున కరీంనగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైన సందర్భంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభా కనబరిచి జాతీయ స్థాయి పోటీలలో ఎన్నిక కావాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల విద్యాశాఖ అధికారి పులి ఆనందం ఏఎంఓ మన్మోహన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత కుమార్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రసూదా రెడ్డి భారతి, శారద. మహిపాల్. అనుపమ. లక్ష్మణ్. పున్నేలు సర్పంచ్ ఉస్మాన్,ఎస్ఎంసి చైర్మన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్-సెంట్రల్ ఇండియా మధ్య

# అవగాహన ఒప్పందం

**- ఏఐ ఆవిష్కరణలు, పరిశ్రమ ఆధారిత నైపుణ్యాలపై విద్యార్థులకు శిక్షణ**

**వరంగల్, 10 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆవిష్కరణలు, అనుభవపూర్వక అభ్యాసం, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్‌లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం, హైదరాబాద్‌కు చెందిన ఐఐటీ--ఐఐఎం పూర్వ విద్యార్థుల నేతృత్వంలోని స్టార్టప్ సంస్థ సెంట్రల్ ఇండియా మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. సెప్టెంబర్ 9న కిట్స్ వరంగల్ కమిటీ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఇరు సంస్థల ప్రతినిధులు ఎంఓయూ పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా కిట్స్ అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వి. సతీష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్‌కు అవసరమైన నైపుణ్యాలను అందించడంతో పాటు పరిశ్రమలకు సన్నద్ధం చేయడం, ఆవిష్కరణలు, వ్యవస్థాపకతను ప్రోత్సహించడం ఈ భాగస్వామ్యం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఏఐ ఆధారిత ఫ్రేమ్‌వర్క్‌తో పాటు సమగ్ర విద్యార్థి అభివృద్ధి కార్యక్రమాలను సంయుక్తంగా రూపొందించనున్నట్లు చెప్పారు. కిట్స్ వరంగల్ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి. నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్‌రెడ్డి తదితరులు సీఎస్ఈ (ఏఐ--ఎంఎల్) విభాగాన్ని అభినందించారు. ఈ సందర్భంగా సెంట్రల్ ఇండియా, హైదరాబాద్ సహ వ్యవస్థాపకులు జి. సాయి కృష్ణ మాట్లాడుతూ ప్రాక్టికల్ లెర్నింగ్, మెంటరింగ్, పరిశ్రమ ఆధారిత అనుభవాల ద్వారా విద్యార్థులకు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు తమ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థుల్లో స్టార్టప్ సంస్కృతి, సాంకేతిక నైపుణ్యాలు, వినూత్న ఆలోచనలను పెంపొందించాలనే లక్ష్యంతో ఐఐఎం రాంచీ పూర్వ విద్యార్థి గుగులోత్తు వంశీ, ఐఐటీ ఖరగ్‌పూర్ పూర్వ విద్యార్థి గుగులోత్తు సాయి కలిసి సెంట్రల్ ఇండియాను స్థాపించినట్లు వివరించారు. ఎంఓయూలో భాగంగా వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలకు చెందిన 1,000 మందికి పైగా విద్యార్థులతో అక్టోబర్ 10, 11 తేదీల్లో ట్రైసిటీ ఏఐ హ్యాకథాన్ నిర్వహించనున్నట్లు కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి వెల్లడించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జనరేటివ్ ఏఐ, ఏజెంటిక్ ఏఐ వంటి ఆధునిక సాంకేతికతలను అన్వేషించడంతో పాటు వాస్తవ ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను రూపొందించే అవకాశం పొందుతారని తెలిపారు. పరిశ్రమ నిపుణులు, మెంటర్లతో మమేకమై తమ నమూనాలు, వినూత్న ఆలోచనలను ప్రదర్శించే వేదికగా హ్యాకథాన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పరిశ్రమ--విద్యాసంస్థల అనుసంధానాన్ని బలోపేతం చేసి, ఏఐ ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, విద్యార్థి వ్యవస్థాపకతకు బలమైన వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంఓయూ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్‌రెడ్డి, ఏఐ--ఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ ఎ. జ్యోతి ప్రభ, ఇంటర్న్‌షిప్‌ల ఇన్‌చార్జ్ డాక్టర్ ఎం. వీరారెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పీఆర్‌ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి, అధ్యాపక ఇన్‌చార్జ్ డాక్టర్ జి. సునీల్ కుమార్, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ వినయ్‌కుమార్, డాక్టర్ బి. హనుమంతు, డాక్టర్ ఎం. రాజేష్‌తో పాటు డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.






## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి..

**- జీవో 97ను రద్దు చేయాలి**

**హన్మకొండ, 10 సెప్టెంబర్ 2026(జై భీమ్ న్యూస్)**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని, పాలిటెక్నిక్ విద్యకు శాపంగా మారిన జీవో నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం హనుమకొండ ఏకశిలా పార్కు వద్ద నిరాహార దీక్ష నిర్వహించారు. డీఎస్ఏ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వివిధ విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ద్యాసం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించా రు. విద్యార్థుల సహనాన్ని పరీక్షించవద్దని, పెండింగ్ బకా యిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా విద్యార్థులకు సాంకేతిక విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందించిన పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసే విధంగా తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. డీఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ విద్యార్థులను కార్పొరేట్ సంస్థలకు అవసరమైన శ్రామికులుగా తయారు చేసే విధానంలో భాగంగానే జీవో 97ను తీసుకొచ్చారని ఆరోపించారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థుల పట్ల పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాద న్నారు. అణచివేత చర్యలతో విద్యార్థి ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. కాకతీయ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ఆందోళనకరమన్నారు. భారత్ బచావో రాష్ట్ర నాయకులు రాంబ్రహ్మం మాట్లాడుతూ కొఠారి కమిషన్ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాకతీయ డిగ్రీ కళాశాల ఆచార్యులు ఎడమ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పొలిటి కల్ సైన్స్ ఆచార్యులు వీరస్వామి మాట్లాడుతూ జీవో నంబర్ 97ను రద్దు చేయడంతో పాటు పాలిటెక్నిక్ విద్యను శక్తి స్కీంలో చేర్చే ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యను సాంకేతిక విద్య పరిధిలోనే కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ బచావో నాయకులు ఓం బ్రహ్మం, సాధనందం, రాజా మహమ్మ ద్, వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్, ఆధార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యుగేందర్ గౌడ్, ఓబీసీ నాయకులు వేణు మాధవ్, బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, బీసీ సంఘం నాయకులు తడిశెట్టి క్రాంతి, పీడీఎస్‌యూ నర్సింహా రావు, యూఎస్ఎఫ్ఐ రాజేష్, బరిగెల శివ, ఏబీఎస్ఎఫ్ మంద నరేష్, బీఎస్ఎఫ్ బోట్ల మనోహర్, ఎస్ఎస్‌యూ చక్రి, రాజేందర్, ఎల్తూరి సాయి, డీఎస్‌యూ ధర్మ రాకేష్, సేవాలాల్ సేన మురళీ నాయక్, డీఎస్ఏ రాష్ట్ర నాయకులు శరత్, కమల్, జిల్లా నాయకులు జాషువా, సంపత్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి



**- తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి - మంద సంపత్**

**హనుమకొండ, 10 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఎం హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులు మంద సంపత్ పిలుపునిచ్చారు. 31వ డివిజన్ మహాత్మా జ్యోతిరావు పూలే నగర్ ఫేజ్-2లోని ఐలమ్మ విజ్ఞాన కేంద్రం ప్రాంగణంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంద సంపత్ మాట్లాడుతూ.. భూమి, విముక్తి, వెట్టిచాకిరి నిర్మూలన కోసం ఐలమ్మ సాగించిన పోరాటం చారిత్రాత్మకమైందన్నారు. దొరల పెత్తనానికి, అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరిచిన తెలంగాణ సాయుధ పోరాటం దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. నేటికీ వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న సామాజిక వివక్షను అరికట్టేందుకు ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఎంతో అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దాసరి నరేష్, పొడిశెట్టి స్రవంతి, ఎం.డి. రజియా, రేణుక, రమ, ఐలమ్మ, ఉషయ్య, లక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ

**- జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలి: డాక్టర్ బి. రాజా రెడ్డి**

**వరంగల్, 10 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**



ప్రజలకు నాణ్యమైన, సమర్థవంతమైన వైద్య ఆరోగ్య సేవలు అందేలా వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజా రెడ్డి సూచించారు. గురువారం ఆయన మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య ఆరోగ్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బి. జ్యోతి, సిబ్బందితో మాట్లాడిన డీఎంహెచ్‌ఓ ఆసుపత్రికి సంబంధించిన రికార్డులు, నివేదికలను పరిశీలించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా పనితీరును మరింత మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం టీకాల నిల్వ కోసం ఏర్పాటు చేసిన ఐఎల్ఆర్, డీప్ ఫ్రీజర్‌లను పరిశీలించి కోల్డ్ చైన్ వ్యవస్థ పనితీరును తనిఖీ చేశారు. ఫార్మసీ, మందుల లభ్యత, వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇన్ పేషెంట్లతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. తదుపరి హెడ్‌క్వార్టర్ సిబ్బంది, క్షేత్రస్థాయి సిబ్బంది, ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించా రు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును మరింత పటిష్టం చేసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని, వైద్య సేవల నాణ్యతను పెంచాలని ఆదేశించారు. అలాగే సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నాణ్యమైన, సమర్థవంతమైన, ప్రజానుకూల వైద్య ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి. రాజా రెడ్డి పేర్కొన్నారు.

## వీరభద్ర స్వామి ఆలయంలో రుద్ర, చండీ హోమాలు

**భీమదేవరపల్లి, 10 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**





హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని గురువారం రుద్ర హోమం, చండీ హోమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా హోమ కార్యక్రమాలను నిర్వహించి శ్రీ వీరభద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేపట్టారు. ఈ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సతీమణి పొన్నం మంజుల గౌడ్, ఆయన మాతృమూర్తి పొన్నం మల్లమ్మ హాజరై శ్రీ వీరభద్ర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి స్వామివారి ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలను అందజేశారు. రుద్ర హోమం, చండీ హోమాల్లో భక్తులు, కొత్తకొండ గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, మాలాధారణ వేసుకున్న స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హోమ కార్యక్రమాల సందర్భంగా ఆలయ ప్రాంగణం వేద మంత్రోచ్ఛారణలు, శివనామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని తమ కుటుంబాలకు శ్రేయస్సు, ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. శ్రావణమాసంలో శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించిన రుద్ర, చండీ హోమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు ఆలయానికి వచ్చే భక్తులకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాయి. కార్యక్రమానికి హాజరైన భక్తులు హోమ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వీక్షించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. హోమ కార్యక్రమాలు ముగిసిన అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు వేద ఆశీర్వచనం అందించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా దేవస్థానం తరఫున అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు, సిబ్బంది కార్యక్రమ నిర్వహణలో భాగస్వాములయ్యారు. భక్తులకు పూజా కార్యక్రమాలపై అవసరమైన సూచనలు అందిస్తూ ఏర్పాట్లను సమన్వయం చేశారు. ఈ శ్రావణమాస ప్రత్యేక హోమ కార్యక్రమం శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పి. కిషన్ రావు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు, గ్రామ ప్రజల సహకారంతో ఘనంగా నిర్వహించబడింది.

## కర్ణాటక రాష్ట్రంలో ఒకే నెలలో నలుగురు దళితుల హత్య

**- భీమా సంఘటన మహా కూటమి తీవ్ర ఆగ్రహం**

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**



కర్ణాటక రాష్ట్రంలో ఒకే నెలలో నలుగురు దళితులు దారుణ హత్యకు గురయ్యారు, వారిలో లింగసుగూర్‌కు చెందిన రాణియమ్మ, పట్టపగలు హడ్డినాల్‌కు చెందిన భూమానంద హత్య, మరియు లక్కుండి యువకుడి హత్య జరిగినప్పటికీ, జిల్లా పోలీసులు ఇంకా దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా యంత్రాంగం, 5 మంది హోం మంత్రులు, మరియు ఈ దర్యాప్తుల పురోగతిని వెల్లడించడం లేదని దళితసంఘటనమహాకూటమి - రాష్ట్ర అధ్యక్షుడు కె. మరియప్ప డిమాండ్ చేశారు. రాయచూర్ జిల్లా, సిర్వారా తాలూకా, హోక్రాని గ్రామానికి చెందిన దళిత బాలిక అశ్విని బహిర్భూమికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. బహిర్భూమికి వెళ్లిన తర్వాత ఆమె ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. 20.08.2026 తెల్లవారుజామున ఆ బాలిక మృతదేహం లభ్యమైంది. ఆ తర్వాత, ఆమె బహిర్భూమికి వెళ్లినప్పుడు కొందరు వ్యక్తులు ఆమెపై దాడి చేసి, సామూహిక అత్యాచారం చేసి, ఆమె మృతదేహాన్ని గ్రామానికి సమీపంలోని ఒక బావిలో పడవేసినట్లు వెల్లడైంది. ఈ దుశ్చర్య మానవ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసినప్పటికీ, పోలీసు శాఖ దీనిని ఒక సాధారణ నేరంగా పరిగణించి, ఒక చెవిటి మరియు మూగ వ్యక్తిని ప్రధాన నిందితుడిగా చేసి, పరువు నష్టం ఆరోపణలపై మరికొందరిని ఫిర్యాదులో చేర్చారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగాసా గూర్‌కు చెందిన రాణియమ్మ హత్య, హడ్డినాల్‌కు చెందిన భూమానంద్‌ను పట్టపగలు హత్య చేయడం, లక్కుండికి చెందిన ఒక యువకుడి హత్య మొదలైనవి. మరికొందరిని అరెస్టు చేశామని చెబుతున్నారు, కానీ ఎవరని అరెస్టు చేశారో వెల్లడించడం లేదు, వారు ఎవ రు అనేది ఇంతవరకు తెలియలేదు. యువతి మృత దేహాన్ని అంబులెన్స్‌కు బదులుగా కూరగాయల బండి లో తీసుకువచ్చిన అమానుషమైన ఘటన జరిగి 20 రోజులు గడిచినా, బాధితుల కుటుంబాలకు రాష్ట్ర హోం మంత్రి సంతాపం వ్యక్తం చేయకపోవడమే జిల్లా ఎస్‌సి యొక్క అమానవీయత. దళిత మంత్రులు మరియు దళితుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఒక నెలలోనే నలుగురు దళితులు హత్యకు గురైనప్పటికీ, ఈ దర్యా ప్తుల పురోగతిని జిల్లా పోలీసు శాఖ, జిల్లా యంత్రా ంగం, హోం మంత్రి వెల్లడించడం లేదని వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భీమా సంఘటన మహా కూటమి వర్కింగ్ ప్రెసిడెంట్ ముని అంజనప్ప, కర్ణా టక సమన్యాయ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నల్లి కృష్ణ ప్ప, దళిత నాయకులు గంగన్న, డాక్టర్ ఓం శక్తివేలు, బెళతూరు వెంకటేష్, శకుంతలమ్మ పాల్గొన్నారు.



## నకిలీ బంగారం తాకట్టు పత్రాలతో రూ.59.30 లక్షల మోసం

**- ఇద్దరు నిందితుల అరెస్ట్.. 640 గ్రాముల బంగారం పేరుతో మోసం**

**హన్మకొండ, 10 సెప్టెంబర్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

హనుమకొండలో నకిలీ బంగారం తాకట్టు పత్రాన్ని సృష్టించి, వాస్తవంగా బంగారం తాకట్టు లేకపోయినా ఉన్నట్లు నమ్మించి గోల్డ్ ఫైనాన్స్ కంపెనీ నుంచి రూ.59.30 లక్షలు మోసం చేసిన కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఎలిమి సంతోష్ (37), శ్రీమాన్ కో-ఆపరేటివ్ క్రెడిట్ యూనియన్ చైర్మన్, సీఈఓగా వ్యవహరిస్తున్న వ్యక్తి, వడ్డేపల్లి రంజిత్ (39), వ్యాపారి ఉన్నారు. పోలీసుల విచారణలో ఇద్దరూ కలిసి కుట్ర పన్ని రంజిత్‌కు చెందిన సుమారు 640 గ్రాముల బంగారం శ్రీమాన్ కో-ఆపరేటివ్ క్రెడిట్ యూనియన్‌లో తాకట్టు ఉన్నట్లు చూపిస్తూ నకిలీ ప్లెడ్జ్ రసీదును తయారు చేసినట్లు వెల్లడైంది. ఆ నకిలీ పత్రాన్ని నిజమైనదిగా నమ్మించిన నిందితులు బంగారాన్ని ప్రత్యక్షంగా పరిశీలించకుండానే గోల్డ్ ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధి తన బ్యాంకు ఖాతా నుంచి ఆర్టీజీఎస్ ద్వారా రూ.59,30,000లను శ్రీమాన్ కో-ఆపరేటివ్ క్రెడిట్ యూనియన్ ఖాతాకు బదిలీ చేసేలా చేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మోసం బయటపడటంతో గోల్డ్ ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించగా, ఖాతాలోని నగదును నిందితులు ఇతర అవసరాలకు మళ్లించినట్లు దర్యాప్తులో తేలింది. కేసు దర్యాప్తులో భాగంగా నిందితుల మొబైల్ ఫోన్లు, నకిలీ ప్లెడ్జ్ పత్రం తదితర ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరినీ అరెస్ట్ చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ మోసంలో మరెవరైనా ప్రమేయం ఉందా? ఇదే తరహాలో ఇతర గోల్డ్ ఫైనాన్స్ సంస్థలను కూడా మోసం చేశారా? అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపడుతున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ గోల్డ్ ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకులు, ప్రజలు నకిలీ తాకట్టు పత్రాలను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాకట్టు పెట్టినట్లు చూపుతున్న బంగారం వాస్తవంగా ఉందా లేదా అనే విషయాన్ని ప్రత్యక్షంగా ధృవీకరించుకున్న తర్వాతే ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలని, పత్రాల ఆధారంగానే కాకుండా తాకట్టు బంగారాన్ని భౌతికంగా పరిశీలించి నిర్ధారించుకున్న తర్వాతే రుణాలు లేదా నగదు లావాదేవీలు చేపట్టాలని ఆయన సూచించారు.

## జాతీయ సదస్సులో కాకతీయ విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘాల నేతలు

**హైదరాబాద్,10 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్ )**

అఖిల భారత విశ్వవిద్యాలయ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10 నుంచి 12వ తేదీ వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న 'భారతదేశంలో ఉన్నత విద్య' జాతీయ సదస్సులో కాకతీయ విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బూర నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మహమ్మద్ యూనస్, ప్రధాన కార్యదర్శి వల్లాల తిరుపతి, ఆర్గనైజేషన్ కార్యదర్శి ఏతిరాజుల సతీష్‌బాబు, వినోద కార్యదర్శి తోట ప్రభాకర్, కోశాధికారి తాటి దామోదర్, మహిళా ప్రతినిధి భూపతి కృష్ణవేణి పాల్గొన్నారు. అదేవిధంగా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు పోతారుబోయిన అంకుస్, ప్రధాన కార్యదర్శి బొక్క మొగిలితో పాటు నాయకులు తిర్మల్ సింగ్, వాలిపాషా, ఐలయ్య, మల్లికాంబ తదితరులు సదస్సుకు హాజరయ్యారు. ఉన్నత విద్యారంగం అభివృద్ధి, విశ్వవిద్యాలయ ఉద్యోగుల సమస్యలు, ఉద్యోగుల హక్కులు తదితర అంశాలపై సదస్సులో చర్చలు జరుగుతున్నాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి
# భావితరాలకు ఆదర్శం

**- మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్**
**- బీఆర్ఎస్ నేతల ఘన నివాళులు**

**బాలసముద్రం,10 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ధైర్యసాహసాలకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త పులి రజనీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ్ భాస్కర్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ధీరవనిత అని అన్నారు. భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఆమె చూపిన తెగువ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పాలకుర్తి ప్రాంతంలో తన కష్టార్జిత పంటను భూస్వాముల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడుకునేందుకు ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ రైతాంగ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. ఆమె పోరాటం ఒక కుటుంబం లేదా గ్రామానికే పరిమితం కాకుండా అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలు తమ హక్కుల కోసం నిలబడాలనే స్ఫూర్తిని నింపిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ఐలమ్మ జీవితం ఆదర్శమని, నేటి యువత ఆమె పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని సూచించారు. సామాజిక న్యాయం, సమానత్వం, పేదల హక్కుల కోసం కృషి చేయడమే ఐలమ్మకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, చాగంటి రమేష్, వడ్డేపల్లి రమేష్, మేకల బాపూరావు, సంపత్, రవీందర్ రావు, రఘు, వరుణ్, రామ్మూర్తి, శ్రీధర్, శ్రీనివాస్, పుల్లయ్య, మతిన్, గౌస్, రాజు, ఉదిత్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవో 97, శక్తి పథకాన్ని
# రద్దు చేయాలి




**- బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు వనం మహేందర్**

**వరంగల్, 10 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**
పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించడంతో పాటు జీవో 97ను, శక్తి పథకాన్ని రద్దు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు వనం మహేందర్ డిమాండ్ చేశారు. గురువారం 29 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థులను ఆయన కలిసి వారి ఆందోళనకు బీఎస్పీ తరపున పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వనం మహేందర్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని శక్తి పథకాన్ని రద్దు చేయాలని, జీవో 97ను ఉపసంహరించుకోవాలని కోరారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను పునరుద్ధరించడంతో పాటు కళాశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం బీఎస్పీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి బస్కే నాగరాజు, ఉపాధ్యక్షుడు వస్కుల ప్రవీణ్, కోశాధికారి లోకేష్, ఈసీ సభ్యుడు ఉపేందర్, వరంగల్ తూర్పు ఇన్‌చార్జి జన్ను అనిల్ కుమార్, వర్ధన్నపేట అధ్యక్షుడు అడ్డూరి సమ్మయ్య, జన్ను మనోహర్ తదితర బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన
# ఎమ్మెల్యే నాయిని

**హనుమకొండ, 10 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమకొండ రాజేందర్ సతీమణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు మాతృమూర్తి హనుమకొండ రాజలక్ష్మి మృతి చెందడంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గురువారం పెద్దమ్మగడ్డలోని వారి స్వగృహానికి వెళ్లి పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లింగాల కేదారి, ఆయన సతీమణి భౌతికకాయాలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎంజీఎం మార్చురీ వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేదారి దంపతుల సేవలను ఎమ్మెల్యే స్మరించుకున్నారు. ఆపన్నహస్తం వంటి సేవా కార్యక్రమాల ద్వారా పేదలు, నిరుపేదలకు అన్నదాన సేవలు అందించడంతో పాటు హోటల్ ద్వారా తక్కువ ధరలకే భోజనం అందిస్తూ ప్రజలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో వారు అందించిన సేవలను కూడా గుర్తుచేసుకున్నారు. కేదారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భరోసా కల్పించారు.

## మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణకు
# ప్రతి ఒక్కరూ పాటుపడాలి







**- కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**హన్మకొండ, 10 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**
పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి ఈ వినాయక చవితికి మట్టి గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించాలని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్‌పర్సన్ గుండు సుధారాణి పిలుపునిచ్చారు. పర్యావరణహితంగా వినాయక చవితిని నిర్వహించడం ద్వారా సంప్రదాయాలను కాపాడటంతో పాటు చెరువులు, కుంటలు, ఇతర జలవనరులను కాలుష్యం నుంచి రక్షించవచ్చని తెలిపారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గురువారం హనుమకొండలోని కుడా కార్యాలయంలో అధికారులు, సిబ్బందికి మట్టి గణేశ్ విగ్రహాలను కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయి కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ వినాయక చవితి మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అన్నారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పండుగను జరుపుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించడం ద్వారా సంప్రదాయాన్ని కాపాడటంతో పాటు జలవనరులను కాలుష్యం నుంచి రక్షించవచ్చన్నారు. రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, దీనివల్ల జలచరాలు, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన గణేశ్ విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుతుందన్నారు. భక్తితో గణపతిని ఆరాధిస్తూ బాధ్యతతో ప్రకృతిని కాపాడాలని సుధారాణి సూచించారు. ప్రతి కుటుంబం, ప్రతి కాలనీ, ప్రతి గణేష్ మండపం మట్టి గణపతులను ప్రోత్సహించి పర్యావరణహితమైన వినాయక చవితి నిర్వహణకు ఆదర్శంగా నిలవాలని కోరారు. అధికారులు, సిబ్బందితో పాటు ప్రజలందరూ ఈ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ రసాయనాలు, వివిధ రకాల రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల చెరువులు, ఇతర నీటి వనరులు కాలుష్యానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. అందువల్ల మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజించాలని సూచించారు. ప్రస్తుతం నీటి ఎద్దడి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ ఎత్తు కలిగిన విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. పూర్వం వినాయక విగ్రహాల తయారీకి చెరువు మట్టినే ఉపయోగించి, పూజల అనంతరం అదే చెరువులో నిమజ్జనం చేసేవారని కలెక్టర్ గుర్తుచేశారు. తిరిగి అలాంటి పర్యావరణహితమైన సంప్రదాయాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించి ముందుకు సాగాలని సూచించారు. వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసే గణేష్ మండపాల వద్ద సాధ్యమైనంత తక్కువ ఎత్తు కలిగిన విగ్రహాలను ఏర్పాటు చేసుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలని కలెక్టర్ కోరారు. విగ్రహాల విషయంలో పోటీలకు వెళ్లకుండా ఆధ్యాత్మిక మార్గంలో నవరాత్రులను నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ పేరుతో ప్రకృతి వనరులకు నష్టం కలిగించకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సామ్యా నాయక్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీంరావు, కాలుష్య నియంత్రణ మండలి ఈఈతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు ఏ సమస్యకు పరిష్కారం కాదు

**- సమస్యలకు పరిష్కారం వెతకాలి.. జీవితాన్ని ప్రేమించాలి**
**- డాక్టర్ అనితా రెడ్డి**

**హనుమకొండ, 10 సెప్టెంబర్జై భీమ్ న్యూస్**



ఆత్మహత్యలు ఏ సమస్యకూ పరిష్కారం కాదని, సమస్యలు ఎదురైనప్పుడు వాటి నుంచి పారిపోకుండా పరిష్కారం కోసం ప్రయత్నించాలని అనురాగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండలోని స్వధార్ మహిళా ఆశ్రమంలో 'ఆత్మహత్యల నివారణలో మన పాత్ర' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీవితంలో సమస్యలు రావడం సహజమని, వాటిని ఎదుర్కొనే ధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ సభ్యులు మందలించడం, ఉపాధ్యాయులు మందలించడం, ప్రేమలో వైఫల్యం, పరీక్షల్లో తక్కువ మార్కులు రావడం వంటి కారణాలతో క్షణికావేశంలో జీవితాన్ని అర్థాంతరంగా ముగించుకోవద్దని కోరారు. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని విజయాన్ని సాధించినవారిని ఆదర్శంగా తీసుకుని పిరికితనాన్ని వీడి పోరాడే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. "సమస్య ఉందంటే పరిష్కారం కూడా ఉంటుంది. జీవితాన్ని ప్రేమించి, గౌరవించినప్పుడే దాన్ని అందంగా మలచుకోగలం" అని డాక్టర్ అనితా రెడ్డి పేర్కొన్నారు. బాధలో, కష్టాల్లో ఉన్న వారిని గుర్తించి వారికి అండగా నిలిచి, 'మేమున్నాం' అనే ధైర్యాన్ని అందించడం ద్వారా ఆత్మహత్యలను నివారించవచ్చన్నారు. స్వధార్ మహిళా ఆశ్రమానికి వివిధ సమస్యలతో వచ్చే మహిళలు మానసికంగా బలహీన స్థితిలో ఉంటారని, వారికి నిరంతరం కౌన్సెలింగ్ అందిస్తూ ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో నిలబడేలా చేస్తున్నామని తెలిపారు. వారి సమస్యలను వారే పరిష్కరించుకునేలా ప్రోత్సహించడంతో పాటు స్వయం ఉపాధి శిక్షణలు అందించి ఆర్థికంగా స్వావలంబన సాధించేలా కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో స్వధార్ నిర్వాహకురాలు శైలజ, కమల, సంధ్యతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# అతివేగం వద్దు.. ప్రాణం చాలా విలువైనది!

**అమరావతి,10 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**



ప్రపంచంలో మరెక్కడా జరగని రీతిలో రోడ్డు ప్రమాదాలు ఇండియాలో జరుగుతున్నాయా అన్నంతగా పరిస్థితి తయారైంది. సోషల్ మీడియాను గమనించినా, దినపత్రికలు చదివినా, ప్రతిరోజూ ప్రధాన శీర్షికల్లో రోడ్డు ప్రమాదాలు, వాటిలో ప్రాణాలు కోల్పోయిన వారి వార్తలే కనిపిస్తున్నాయి. అయినా ఎవరికీ పాటించాల్సిన నిబంధనలు తలకెక్కడం లేదు. గుండెలు అదిరిపోయేంత వేగంతో యువత డ్రైవింగ్ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోకి కూడా స్పోర్ట్స్ బైక్‌లు ప్రవేశించాయి. యువకులు అతివేగంగా దూసుకుపోతుంటే, రోడ్లపై నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధులు భయంతో వణికిపోతూ, కొద్దిసేపు దగ్గరలోని రోడ్డు పక్కన కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనికి ప్రధాన కారణం అతి ఉత్సాహం, ప్రమాదాలను అంచనా వేయలేని అజ్ఞానం. అప్పు చేసి పప్పుకూడు తిన్నట్లుగా, ఫ్యాషన్ మోజులో తల్లిదండ్రులను ఒత్తిడి చేసి, ఫైనాన్స్‌పై బైక్‌లు కొనుగోలు చేస్తున్న యువత సంఖ్య పెరుగుతోంది. ఖరీదైన వాహనాలతో కనిపించాలి, హీరోలుగా బిల్డప్ ఇవ్వాలి, విపరీతమైన శబ్దాలు చేస్తూ రోడ్లపై హల్‌చల్ చేయాలి అనే ఆలోచన చివరకు వారి ప్రాణాలకే కాదు, తోటి ప్రయాణికుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతోంది. ఇలాంటి వాహనదారులను సీసీ కెమెరాలు మాత్రం ఏం చేయగలవు? ప్రమాదం జరిగిన తర్వాత నంబర్ ప్లేట్‌ను గుర్తించడం తప్ప, పోయిన ప్రాణాలను తిరిగి తీసుకురాగలవా? పులిని చూసి నక్క వాత వేసుకున్నట్లు, ఒకరిని చూసి మరొకరు అనుకరిస్తూ, అతివేగమే సహజం అనుకుంటూ శ్మశానానికి వెళ్తున్నవారు ఎందరో! మన తాతల కాలంలో ఖాళీ కాళ్లతో నడుచుకుంటూ కాలేజీలకు వెళ్లి డిగ్రీలు పూర్తి చేశారు. కానీ ఇప్పుడు పక్కింటికి వెళ్లడానికి కూడా బైక్ లేదా కారు తీయాల్సిన పరిస్థితి వచ్చింది. దీన్ని ఆధునికత అనాలా? మూర్ఖత్వం అనాలా? అతివేగంగా డ్రైవింగ్ చేయడం, గుద్దేయడం, ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోవడం కూడా ఒక ఫ్యాషన్‌గా మారిపోయింది. మానవ ప్రాణాలంటే లెక్క లేకుండా పోయింది. కేసు నమోదవుతుందనే భయం లేదు. శిక్ష పడుతుందనే భయం లేదు. కానీ ఒకసారి ప్రాణం పోతే మాత్రం తిరిగి రాదు. ప్రశాంతమైన జీవితాన్ని కోరుకునేవారు సిటీ బస్సుల్లోనో, ఆర్టీసీ బస్సుల్లోనో ప్రయాణించవచ్చు. గొడవలేని, ఆరోగ్యకరమైన జీవితాన్ని కోరుకునేవారు నడకను, సైకిల్‌ను ఎంచుకోవచ్చు. అతివేగంగా ప్రయాణించి ఏం ఉద్ధరిస్తున్నారు? ప్రాణాలు తీయడం తప్ప, ప్రాణాలు పోగొట్టుకోవడం తప్ప! ఆఫీసులన్నీ ఒకే సమయానికి, కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లన్నీ ఒకే సమయానికి, స్కూళ్లు, కాలేజీలు అన్నీ ఒకే టైమింగ్‌కు ఎందుకు ఉండాలి? ఎవరికీ టైమింగ్స్ మార్చుకునే ఆలోచన ఎందుకు రావడం లేదు? ఏదైనా ప్రశ్నిస్తే, "ఇది ప్రజాస్వామ్యం" అంటున్నారు. ప్రజాస్వామ్యం అంటే మన ఇష్టానుసారం ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడం కాదు. హెల్మెట్ పెట్టుకోవడానికి కూడా సిద్ధంగా లేని వారు, వేగంగా వెళ్లడానికి మాత్రం సిద్ధంగా ఉంటున్నారు. ఒక్కసారి ఆలోచించండి. త్వరగా సిద్ధమై నడిచి వెళ్లగలిగితే ఆరోగ్యం మీ సొంతం. సైకిల్‌ను ఉపయోగించగలిగితే పెట్రోల్, డీజిల్ ఖర్చు ఉండదు. కాలుష్యం కూడా తగ్గుతుంది. కానీ మనం సైకిల్‌ను చంపేశాం. నడకను మాయం చేసేశాం. వేగాన్ని జీవితంలో భాగం చేసుకున్నాం. ప్రభుత్వం కూడా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నిబంధనలు, వాహన బీమా వంటి విధానాలను మరింత పటిష్టం చేస్తోంది. ఇది మంచిదే. అయితే ప్రభుత్వం ఒక్కటే చేయాల్సింది కాదు. ప్రభుత్వంతో పాటు ప్రజలందరూ కూడా రోడ్డు ప్రమాదాలపై దృష్టి పెట్టి, వాటిని అరికట్టేందుకు కృషి చేయాలి.

**ప్రాణాలు చాలా విలువైనవి.**
**పోయిన ప్రాణాలు తిరిగి రావు.**


సామాజిక శాస్త్రవేత,కవి, రచయి
డా. మేడపాటి ఇమ్మానుయేల్.

అందుకే మారండి...
ఇతరులను మార్చండి...
బోధించండి...
అతివేగాన్ని అరికట్టండి...
రోడ్డు ప్రమాదాలను ఆపండి.. మృత్యుఘోషను ఆపండి!...అని సామాజిక శాస్త్రవేత, కవి, రచయిత, డా. మేడపాటి ఇమ్మానుయేల్ తెలిపారు.



## కేయూలో దివ్యాంగుల కోసం
# వీల్‌చైర్లు అందుబాటులోకి

**- పరిపాలన భవన ప్రాంగణంలో రెండు వీల్‌చైర్లు ఏర్పాటు**

**కేయూ క్యాంపస్,10 సెప్టెంబర్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయానికి వచ్చే దివ్యాంగ ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర అభ్యర్థుల సౌకర్యార్థం పరిపాలన భవన ప్రాంగణంలో రెండు వీల్‌చైర్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు విశ్వవిద్యాలయ దివ్యాంగుల సెల్ సంచాలకులు డాక్టర్ ఎ. రాజు తెలిపారు. వీల్‌చైర్లను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు తమ అవసరాల కోసం వీటిని వినియోగించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు పాల్గొన్నారు. దివ్యాంగుల సౌకర్యార్థం వీల్‌చైర్లను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

## బెంజ్ సర్కిల్ ఫ్లైవోవర్‌పై
# కారు దగ్ధం..



**విజయవాడ, 10 సెప్టెంబర్ జై భీమ్ న్యూస్:**

విజయవాడ నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన బెంజ్ సర్కిల్ ఫ్లైఓవర్‌పై తీవ్ర కలకలం రేగింది. టెస్ట్ డ్రైవ్ చేస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగి, అది పూర్తిగా దగ్ధమైంది. డ్రైవర్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే.. నగరానికి చెందిన ఓ డాక్టర్ తన కారును మరమ్మతుల నిమిత్తం మహానాడు రోడ్డులోని ఓ మెకానిక్ షెడ్‌లో ఇచ్చారు. రిపేర్ల అనంతరం మెకానిక్ సురేశ్, కారును టెస్ట్ డ్రైవ్ చేసేందుకు బయటకు తీశాడు. స్క్యూ బ్రిడ్జి వద్ద యూ-టర్న్ తీసుకుని బెంజ్ సర్కిల్ కొత్త వంతెనపైకి రాగానే, కారు ముందు భాగం నుంచి దట్టమైన పొగలు రావడం మొదలైంది. ఇది గమనించిన ఇతర వాహనదారులు అతడిని హెచ్చరించారు. దాంతో అప్రమత్తమైన మెకానిక్ సురేశ్ వెంటనే కారును పక్కకు ఆపి, కిందకు దిగిపోయాడు. అతను దిగిన క్షణాల్లోనే మంటలు వేగంగా కారు మొత్తం వ్యాపించాయి. పెద్ద శబ్దాలతో కారు టైర్లు పేలడంతో స్థానికంగా భయాందోళన నెలకొంది. చూస్తుండగానే కారు మంటల్లో పూర్తిగా కాలిబూడిదైంది. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనతో ఫ్లైఓవర్‌పై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ప్రాథమిక విచారణ ప్రకారం.. కారులో షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రేపు జాతీయ మహిళా, మానవ హక్కుల
# కమిషన్‌కు ఫిర్యాదు..!



**హైదరాబాద్,10 సెప్టెంబర్ జై భీమ్ న్యూస్:**

అసెంబ్లీ వద్ద తమపై కాంగ్రెస్ ప్రభుత్వం చేయించిన దాడిపై ఫిర్యాదు చేసేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఢిల్లీ వెళ్లారు. మహిళలు అనికూడా చూడకుండా పోలీసులు తమపట్ల అమానుషంగా ప్రవర్తించడంపై జాతీయ మహిళా కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ ఫిర్యాదు చేయనున్నారు. గురువారం సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి, సత్యవతి రాథోడ్, జగదీష్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు ఢిల్లీ చేరుకున్నారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న తమను గేటు వద్ద అడ్డుకొని..తమపట్ల దురుసుగా, అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదుకు సిద్ధమయ్యారు. జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను కలిసి అసెంబ్లీ ఆవరణలో మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడిపై ఫిర్యాదు చేసేందుకు ఓ బృందం ఢిల్లీ వెళ్లింది. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి, సత్యవతి రాథోడ్, జగదీష్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు గురువారం ఢిల్లీ చేరుకున్నారు. శుక్రవారం వీరు జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ కలిసి.. తమపట్ల అమానుషంగా వ్యవహరించిన పోలీసులపై కంప్లైంట్ ఇవ్వనున్నారు.

## కేయూలో నిర్మాణ పనులను
# పరిశీలించిన వైస్‌ఛాన్సలర్





**నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి**

**- ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**

**కేయూ క్యాంపస్, 10 సెప్టెంబర్ (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, నిర్మాణ పనులను వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారి ఆచార్య వై. వెంకయ్య ఈ వివరాలను వెల్లడించారు. వైస్‌ఛాన్సలర్ మహిళా వసతి గృహంలో నిర్మిస్తున్న డైనింగ్ హాల్, రూసా నిధులతో చేపడుతున్న సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సెంటర్, రసాయన శాస్త్ర విభాగం నుంచి ఇంజనీరింగ్ కళాశాల వరకు నిర్మిస్తున్న రహదారి, ఇంజనీరింగ్ కళాశాలలో ఆధునికీకరిస్తున్న సెమినార్ హాల్, కంప్యూటర్ సెంటర్, కే-హబ్‌లో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. అలాగే పరీక్షల విభాగంలో ఆన్‌లైన్ స్క్రీనింగ్ కోసం చేపడుతున్న ఏర్పాట్లు, పబ్లికేషన్ సెల్‌లో స్టోర్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల పురోగతిపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైస్‌ఛాన్సలర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడరాదని స్పష్టం చేశారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి విద్యార్థులు, సిబ్బందికి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. వైస్‌ఛాన్సలర్ వెంట రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, రూసా నోడల్ అధికారి ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, రసాయన శాస్త్ర విభాగాధిపతి, పూర్వ అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి, విశ్వవిద్యాలయ ఇంజనీర్ శంకరయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. రమణ, వసతి గృహాల సంచాలకులు డాక్టర్ పి. శ్రీనివాస్, పబ్లికేషన్ సెల్ సంచాలకులు డాక్టర్ ఎం. నరసింహరావు, బిల్డింగ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత వీరనారి చాకలి ఐలమ్మ

**- కేయూ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**

**కేయూ క్యాంపస్, 10 సెప్టెంబర్ జై భీమ్ న్యూస్:**

భూమి కోసం దొరలు, జమీందారుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రదాత అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అధ్యక్షతన పరిపాలన భవన ప్రాంగణంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమానికి వైస్‌ఛాన్సలర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వైస్‌ఛాన్సలర్ మాట్లాడుతూ.. భూమి కోసం దొరలు, జమీందారుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఐలమ్మ ధైర్యంగా తిరుగుబాటు చేశారని తెలిపారు. పోరాటంలో కుటుంబ సభ్యులను కోల్పోయినప్పటికీ వెనుకడుగు వేయకుండా తన పోరాట స్ఫూర్తిని కొనసాగించారని, తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఆమెకు విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. ఐలమ్మ జీవితం నేటి తరానికి ధైర్యం, ఆత్మవిశ్వాసం, సామాజిక న్యాయం కోసం పోరాడే స్ఫూర్తిని అందిస్తుందని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ.. వీరనారి చాకలి ఐలమ్మ పేరుతో విశ్వవిద్యాలయం స్థాపించబడటం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ ఎన్. సుదర్శన్, డాక్టర్ చిర్రా రాజుతో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటికి
# రూ.5 లక్షలు సరిపోవట్లేదు..?



**హైదరాబాద్,10 సెప్టెంబర్ జై భీమ్ న్యూస్:**

తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గూడు లేని నిరుపేదలను గుర్తించి.. వారికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు దాదాపుగా పూర్తి కాగా.. రెండో విడత పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి .. అసెంబ్లీ వేదికగా సొంత పార్టీ ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం పెంచాలని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కోరారు. ప్రస్తుతం ఇల్లు నిర్మించడానికి అవసరం అయ్యే ఖర్చుతో పోలిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.5 లక్షల సాయం సరిపోవడం లేదని ఆయన సమస్యను లేవనెత్తారు. ఇంటి నిర్మాణానికి ఉపయోగించే సామగ్రి ధరలతోపాటు.. కూలీల ఖర్చులు కూడా భారీగా పెరిగిపోయిన నేపథ్యంలో ఒక్కో ఇంటికి సర్కార్ ఇచ్చే సాయాన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అర్హులైన పేదలకు రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తోందని గుర్తు చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి.. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఆ మొత్తంతో ఇల్లు పూర్తి చేయడం చాలా కష్టంగా మారిందని పేర్కొన్నారు. నిర్మాణ సామగ్రి ధరలు పెరగడంతో ఇల్లు కట్టేందుకు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చు అవుతోందని వెల్లడించారు. ఇంటి నిర్మాణంలో కూలీలు, మేస్త్రీల కోసమే రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు ఖర్చు అవుతోందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వివరించారు. దీనికి సిమెంట్, ఇసుక, స్టీల్, ఇటుకలు, ఇతర నిర్మాణ సామగ్రి ఖర్చులు అదనంగా ఉంటాయని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనప్పటికీ కొంతమంది లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా నిర్మాణాన్ని ప్రారంభించలేకపో తున్నారని ఎమ్మెల్యే కోమటిరెడ్డి తెలిపారు. మరికొందరు ఇల్లు నిర్మించుకునేందుకు అవసరమైన డబ్బు సమకూర్చుకునే క్రమంలో బంగారాన్ని కుదువ పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. పేదలకు ఇల్లు నిర్మించుకోవడం భారంగా మారకుండా రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఒక్కో ఇంటికి ఇచ్చే మొత్తాన్ని పెంచే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల సంఖ్యను కొంత తగ్గించినా పర్వాలేదని.. కానీ ఆర్థిక సాయాన్ని మాత్రం పెంచాలని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉన్న నిర్మాణ వ్యయాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కొత్తగా బడ్జెట్‌ను సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇల్లు మంజూరైన తర్వాత కూడా డబ్బుల కొరత కారణంగా నిర్మాణం మధ్యలో ఆగిపోకుండా తగిన ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఇదిలా ఉండగా.. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో సామాజిక వర్గాల వారీగా ఉన్న వాటాపై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ప్రశ్నలు లేవనెత్తారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం మైనార్టీలకు ప్రత్యేకంగా ఇళ్ల కేటాయింపునకు సంబంధించి జీవో ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వం రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెబుతోందని.. ఆ ఇళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎంత శాతం కేటాయిస్తున్నారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అక్బరుద్దీన్ డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అందుతున్న ఆర్థిక సాయం పెంచాల్సిన అవసరం గురించి మీ అభిప్రాయాన్ని కామెంట్ బాక్స్‌లో పంచుకోండి. మీరు ఏ విధంగా ఈ సమస్యను పరిష్కరించవచ్చని భావిస్తున్నారు?




## బ్యాంక్ ఖాతాదారులకు.. సెప్టెంబర్ 11 నుంచి వరుస సెలవులు..!

న్యూఢిల్లీ, జైభీమ్ న్యూస్:

దేశవ్యాప్తంగా బ్యాంకు ఖాతాదారులకు సెప్టెంబర్ 11 నుంచి వరుసగా మూడునాలుగు రోజులపాటు బ్యాంకు సేవలకు తీవ్ర అంతరాయం కలిగే అవకాశం ఉంది. బ్యాంకు ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునివ్వడం, దానికి వరుస సెలవులు జత కలవడమే ఇందుకు కారణం. దాంతో ముఖ్యమైన ఆర్థిక లావాదేవీలు ఉన్నవారు ముందుగానే తమ పనులను పూర్తి చేసుకోవాలని బ్యాంకులు సూచిస్తున్నాయి.వివరాల్లోకి వెళ్తే.. తమ ప్రధాన డిమాండ్ల సాధన కోసం యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 11 శుక్రవారం నాడు దేశవ్యాప్తంగా ఒకరోజు సమ్మె చేపట్టనుంది. ఆ తర్వాత రోజు సెప్టెంబర్ 12 రెండో శనివారం, సెప్టెంబర్ 13 ఆదివారం సాధారణ సెలవులు. ఇక సెప్టెంబర్ 14 సోమవారం వినాయక చవితి పండుగ సందర్భంగా పలు రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు ప్రకటించారు.దాంతో శుక్రవారం నుంచి సోమవారం వరకు వరుసగా నాలుగు రోజులు బ్యాంకులు మూతపడనున్నాయి. వారానికి 5 రోజుల పనిదినాలను అమలు చేయాలన్నది బ్యాంకు ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్‌గా ఉంది. దీనిపై 2024 లోనే సూత్రప్రాయ అంగీకారం కుదిరినప్పటికీ.. అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని యూనియన్లు ఆరోపిస్తున్నాయి. దాంతోపాటు సవరించిన పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల పథకాన్ని సమీక్షించాలని, పెన్షన్ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాయి.ఈ విషయమై సెప్టెంబర్ 9న ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్, ప్రభుత్వ అధికారులతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో సమ్మెను వాయిదా వేయాలని అధికారులు కోరినా, స్పష్టమైన హామీ లభించకపోవడంతో యూనియన్లు అందుకు నిరాకరించాయి. డిమాండ్లు నెరవేరనిపక్షంలో తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని యూఎఫ్ బీయూ హెచ్చరించింది. సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు, అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని స్పష్టంచేసింది.ఈ నేపథ్యంలో ఖాతాదారులు నగదు డిపాజిట్లు, విత్‌డ్రాలు, చెక్కుల క్లియరెన్స్, రుణ సంబంధిత పనులు వంటివి సెప్టెంబర్ 11 లోపే పూర్తి చేసుకోవడం మంచిది. అయితే ఏటీఎంలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ వంటి డిజిటల్ సేవలు యథావిధిగా పనిచేస్తాయని బ్యాంకులు తెలిపాయి. అయినప్పటికీ కొన్ని ఏటీఎం కేంద్రాల్లో నగదు కొరత ఏర్పడే అవకాశం లేకపోలేదు.

## ఏడు కీలక మార్పులు!




న్యూఢిల్లీ, జైభీమ్ న్యూస్:

ఆన్‌లైన్ ద్వారా షాపింగ్ చేసే వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడం, పారదర్శకతను పెంచడం కోసం కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ 'వినియోగదారుల పరిరక్షణ (ఈ-కామర్స్ సవరణ) నిబంధనలు, 2026'ని ప్రకటించింది. ఈ కొత్త నిబంధనలు 2027 జనవరి 1 నుంచి అమలులోకి రానున్నాయి.ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు ఏదైనా వస్తువుపై డిస్కౌంట్ ప్రకటించినప్పుడు, సవరించిన ధరతో పాటు దానికి ముందు ఉన్న 'అసలు ధర' (గ్రాతీఆశీతీ గ్రాతీఆషివ)ను స్పష్టంగా చూపించాలి. డిస్కౌంట్ ప్రకటించడానికి ముందస్తుగా గడిచిన 30 రోజులలో ఆ వస్తువు విక్రయించిన అత్యంత తక్కువ ధరనే అసలు ధరగా పరిగణించాలి.యూజర్లు ఒక వస్తువు కోసం వెతికినప్పుడు ప్లాట్‌ఫామ్‌లు తప్పుదోవ పట్టించేలా సెర్చ్ ఫలితాలను కావాలని మార్చడం లేదా ర్యాంకింగ్‌ను ప్రభావితం చేయడం నిషేధం.ఏదైనా ఉత్పత్తి ప్రకటన ద్వారా సెర్చ్ రిజల్ట్స్‌లో నిలిస్తే, దానిని 'స్పాన్సర్డ్' అని స్పష్టంగా సూచించాలి. దీనివల్ల వినియోగదారులు సాధారణ ఫైండింగ్స్‌కు, డబ్బు చెల్లించి చూపించే ప్రమోషనల్ ప్రొడక్ట్స్‌కు తేడాను సులభంగా గుర్తించగలరు.వినియోగదారులను మోసం చేసేందుకు లేదా బలవంతంగా కొనుగోలు చేయించేందుకు ఉపయోగించే డిజిటల్ ట్రిక్స్ ('డార్క్ ప్యాటర్న్స్')ని నిరోధించేందుకు 2023 మార్గదర్శకాలను తప్పనిసరి చేశారు. ప్రతి ఈ-కామర్స్ సంస్థ ప్రతి సంవత్సరం 'సెల్ఫ్-ఆడిట్' నిర్వహించి కంప్లైయన్స్ సర్టిఫికెట్‌ను ప్లాట్‌ఫామ్‌పై ప్రదర్శించాలి.విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న వస్తువులకు సంబంధించి, ఆ వస్తువు ఏ దేశానికి చెందింది దానిని దిగుమతి చేసుకున్న వారి వివరాలను స్పష్టంగా చూపించాలి.వినియోగదారులు సరైన నిర్ణయం తీసుకోవడానికి వీలుగా వస్తువుల ముగింపు తేదీలు (దీవర్ , రిటర్న్, రీఫండ్ విధానాలు, వారంటీ, డెలివరీ, పేమెంట్ వివరాలను తప్పనిసరిగా వివరంగా అందించాలి.యూజర్ల అనుమతి లేకుండా వారి సమాచారాన్ని ఇతర అవసరాలకు ఉపయోగించకూడదు. అలాగే ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌కు సంబంధం లేని ఇతర సేవలకు అదనపు రుసుములను (ఆప్షనల్ ప్రీ-టిక్ చెక్‌బాక్స్‌లు వంటివి) యూజర్ స్పష్టమైన సమ్మతి లేకుండా జత చేయడాన్ని నిషేధించారు. దీనితో పాటు, వినియోగదారుల ఫిర్యాదులను త్వరితగతిన

# భారీగా పెరిగిన పాత ఐఫోన్ల ధరలు..

బిజినెస్, జై భీమ్ న్యూస్ :

ఐఫోన్ లవర్స్‌కు యాపిల్ సంస్థ షాకిచ్చింది. బుధవారం కొత్త ఐఫోన్ విడుదల చేసిన యాపిల్.. పాత మోడళ్ల ధరలను పెంచేసింది. యాపిల్ ఎప్పటినుంచో అనుసరిస్తున్న పాత సంప్రదాయానికి ఇది విరుద్ధం. ఎందుకంటే కొత్త ఐఫోన్ విడుదలైన తర్వాత సాధారణం గా పాత ఐఫోన్ల ధరల్ని ఇండియాలో యా పిల్ తగ్గిస్తుంటుంది. కానీ, ఈసారి మాత్రం ఇందుకు భిన్నంగా కొత్త ఫోన్ రిలీజైన తర్వాత కూడా పాత ఫోన్ ధరల్ని విపరీతం గా పెంచింది. ప్రస్తుతం మార్కెట్లో ట్రెండింగ్‌లో ఉన్న ఐఫోన్ 17 ధరను సంస్థ విపరీతంగా పెంచేసింది. , సగటున రూ.17,000 వరకు ధర పెరిగింది. నిన్నటిదాకా ఐఫోన్ 17 ధర రూ.82,900గా ఉండగా, ఇప్పుడు రూ. 17,000 వరకు పెంచింది. దీంతో ఈ ఫోన్ ధర ప్రస్తుతం 99,900గా ఉంది. అలాగే, ఐఫోన్ 16 ధర రూ.20,000 పెరిగింది. ఐఫోన్ 17ఈ ధర రూ.15,000 వరకు పెరిగింది. ఐఫోన్ ఎయిర్ ధరలు కూడా సగటున రూ.30,000 పెరిగింది. దీని ధర రూ.1,49,900కు చేరింది. దీంతో కొత్త ఐఫోన్ విడుదలైన తర్వాత పాత ఐఫోన్ల ధరలు తగ్గుతాయని.. ఆ తర్వాత పాత మోడల్ ఐఫోన్ కొనుక్కుందామని ఆశపడిన యాపిల్ బ్రాండ్ లవర్స్‌కు షాక్ తగిలినట్లైంది.ఇక, బుధవారం జరిగిన యాపిల్ ఈవెంట్‌లో యాపిల్ తొలి ఫోల్డ బుల్ ఫోన్ ఐఫోన్ డ్యుయోతోపాటు, ఐఫోన్ 18 ప్రో, ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ వంటి ఫోన్లు విడుదలయ్యాయి. చిప్‌ఫ్లేషన్.. అంటే మొబైల్ ఫోన్లలో వాడే మెమొరీ చిప్స్ ధరలు



పెరగడం వల్లే ఐఫోన్ల ధరలు పెరిగాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇండియాలో ఇప్పుడు లేటెస్ట్ ఐఫోన్ కొనాలంటే సగటున రూ.లక్ష వరకు చెల్లించాల్సిందే.

# భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు...




ముంబై, జైభీమ్ న్యూస్:

అమెరికా- ఇరాన్ పరస్పర దాడులతో పశ్చిమాసియా మరోసారి రణరంగంగా మారడంతో చమురు ధర మళ్లీ 100 డాలర్లు దాటింది. దాంతో భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు బుధవారం భారీగా నష్టపోయాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఆర్థిక సేవలు, ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లలో అమ్మకాల కారణంగా సెన్సెక్స్ 813.35 పాయింట్లు (1.08 శాతం) పతనమై 74,764.23 వద్దకు జారుకుంది. నిఫ్టీ 203.60 పాయింట్లు (0.86 శాతం) కోల్పోయి 23, 431.50 వద్ద ముగిసింది. సూచీలకిది 3 నెలల కనిష్ఠ ముగింపు స్థాయి. కాగా, ఈక్విటీ మదుపరుల సంపదగా భావించే బీఎసఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.2.01 లక్షల కోట్లు తగ్గి రూ.484.20 లక్షల కోట్లకు (5.09 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 24 నష్టపోయాయి. ఫెడ్ రేట్ల పెంపు ఆందోళనలతో ఐటీ రంగానికి చెందిన హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్ షేర్లు 4.55న్ల వరకు క్షీణించి సూచీ టాప్ లూజర్లుగా మిగిలాయి. టెక్ మహీంద్రా 3.87న్ల, టీసీఎస్ 2.26న్ల పతనమైంది.చమురు ధరల పెరుగుదల, ఈక్విటీ మార్కెట్లో నష్టాలతోపాటు విదేశీ మారకం మళ్లీ తరిగిపోవచ్చన్న ఆందోళనల కారణంగా దేశీయ కరెన్సీ విలువ కూడా భారీగా క్షీణించింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ ఏకంగా 34 పైసల నష్టంతో రూ. 95.08 వద్ద ముగిసింది.

# బ్రిక్స్ సదస్సులో ఒప్పందం కుదిరేనా..?

ముంబై, జైభీమ్ న్యూస్:

రష్యా-ఇండియా మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలు ఎప్పటినుంచో బలంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. రష్యా నుంచి ఇండియా విమానాలు కొంటూ వస్తోంది. తాజాగా మరిన్ని విమానాల్ని రష్యా నుంచి కొనేందుకు ఇండియా సిద్ధమైంది. 105 వరకు ప్రాంతీయ, పౌర రవాణా విమానాల్ని రష్యా నుంచి ఇండియా కొనుగోలు చేయనుంది. ఈ మేరకు ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయి.శనివారం నుంచి ప్రారంభ కానున్న బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఇండియా-రష్యా మధ్య ఈ అంశంపై ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. రష్యాకు చెందిన యునైటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్పొరేషన్స్ ఇండస్ట్రీ లిమిటెడ్-114-300 సంస్థకు చెందిన ప్రాంతీయ, ప్యాసింజర్ విమానాల్నిఇండియాలోని వివిధ సంస్థలు కొనుగోలు చేయనున్నాయి. ఈ అంశంపై సంస్థ సీఈవో వాదిమ్ బదేకా మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఇండియన్ కంపెనీలతో చర్చలు జరిగాయని, అనేక ఒప్పందాలు జరిగాయని వెల్లడించారు. ఇండియన్ కంపెనీలైన పినాకిల్ ఎయిర్



సంస్థ 50 విమానాల్ని, ఎయిర్ కేరళ సంస్థ 20 విమానాల్ని కొనుగోలు చేయనుండగా.. మరో సంస్థ మిగతా 35 విమానాల్ని కొనుగోలు చేయనుంది.ఈ మేరకు సంస్థల మధ్య ఎంవోయూ కుదుర్చుకోనున్నాయి. అలాగే, ఆరు విమానాలకు సంబంధించి ఫ్లెమింగో ఏరోస్పేస్ సంస్థ జనవరిలో ఒప్పందం కుదుర్చుకుంది. మరోవైపు.. ఇండియాలో విమానాల తయారీ అంశాన్ని కూడా రష్యా పరిశీలిస్తున్నట్లు సమాచారం. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థతో యూఏసీ ఈ అంశంలో ఒప్పందం కుదుర్చుకుంది. ఇది అమలైతే.. రెండు సంస్థలు కలిసి ఇండియాలోనే సంయుక్తంగా విమానాల్ని తయారు చేస్తాయి.

# జెప్టోతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం



**హైదరాబాద్, సెప్టెంబర్ 10, జై భీమ్ న్యూస్**

ప్రముఖ క్విక్ కామర్స్ కంపెనీ జెప్టోతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్నది. హైదరాబాద్‌లో 5 ప్రగతి సెంటర్లు ఏర్పాటు చేసేందుకు ఎంవోయూ చేసుకున్నది. ఈ సెంటర్ల ద్వారా పనివేళల్లో ఫుడ్ డెలివరీ, ఈ కామర్స్, ఇతర డెలివరీ నెట్‌వర్క్‌ల్లో పనిచేసే గిగ్ కార్మికులు విశ్రాంతి తీసుకునేందుకు చర్యలు చేపట్టనున్నారు. కాగా, ప్రతి ప్రగతి సెంటర్‌లో విశ్రాంతి స్థలం, తాగునీరు, టాయిలెట్స్, ప్రాథమిక చికిత్సా సదుపాయం, మొబైల్ చార్జింగ్ పాయింట్లు, వైఫై కనెక్టివిటీ వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. ఆయా సెంటర్లలో క్రమం తప్పకుండా హెల్త్ క్యాంపులు నిర్వహించనున్నారు.ప్రపంచ పటాలు పరిశీలించండిగిగ్‌వర్కర్లతోపాటు గుర్తింపులేని వర్కర్లకు ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఈ కేంద్రాల్లో అవగాహన కల్పించనున్నారు. జెప్టో ఈ సెంటర్లకు నిధులు సమకూర్చడంతోపాటు నిర్వహణ బాధ్యతలను చేపట్టనున్నది. రాష్ట్ర ప్రభుత్వం, జెప్టో సంస్థ కలిసి ఈ సెంటర్లకు స్థలాలను గుర్తించనుండగా.. లొకేషన్లనుబట్టి వందల మంది కార్మికులు సేద తీరేలా వీటిని తీర్చిదిద్దనున్నారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ.. అర్బన్ ఎకానమీకి కీలకమైన గిగ్ వర్కర్లకు మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జెప్టో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వికాస్ శర్మ మాట్లాడుతూ.. గిగ్ వర్కర్ల కోసం ప్రగతి ప్రాజెక్టులో భాగంగా ఈ సెంటర్లను విస్తరిస్తున్నామన్నారు.

# శరీరానికి రోజంతా అవసరమైన శక్తి..

ఉదయం అల్పాహారంలో తగినంత ప్రోటీన్ తీసుకోవడం వల్ల శరీరానికి రోజంతా అవసరమైన శక్తి లభించడంతోపాటు ఆకలిని నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ప్రస్తుతం బిజీ జీవనశైలిలో త్వరగా తినేందుకు వీలుగా ప్రోటీన్ బార్లు చాలామంచి ఎంపికగా మారుతున్నాయి. ఒక్కో ప్రోటీన్ బార్‌లో సుమారు 25 నుంచి 30 గ్రాముల వరకు ప్రోటీన్ ఉంటుంది. అయితే వీటిని ప్రతిరోజూ అల్పాహారానికి ప్రత్యామ్నాయంగా తీసుకోవడం ఎంతవరకు మంచిదో తెలుసుకోవడం ముఖ్యం. అల్పాహారంలో ప్రోటీన్ తీసుకోవడం వల్ల కండరాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు జీర్ణక్రియ నెమ్మదిగా జరిగేలా చేసి ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. దీంతో తరచూ ఆకలి వేయడం, ఉదయం వేళల్లో తీపి పదార్థాలు లేదా అనారోగ్యకరమైన స్నాక్స్ తినాలనే కోరిక తగ్గుతుంది. బరువు తగ్గాలని ప్రయత్నించే వారికి కూడా ప్రోటీన్‌తో కూడిన అల్పాహారం ఉపయోగకరంగా ఉంటుంది. ఉదయం సుమారు 30 గ్రాముల ప్రోటీన్ తీసుకోవడం వల్ల ఆకలిని నియంత్రించే హార్మోన్లపై ప్రభావం చూపిస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఘ్రెలిన్, లెప్టిన్ వంటి హార్మోన్ల నియంత్రణకు ఇది సహాయపడుతుంది. ఫలితంగా ఉదయం అల్పాహారం తర్వాత ఎక్కువసేపు ఆకలి నియంత్రణలో ఉండటంతో పాటు మధ్యాహ్నానికి ముందు అనవసరంగా స్నాక్స్ తీసుకునే అవకాశం కూడా తగ్గుతుంది. అల్పాహారంలో తగినంత ప్రోటీన్ తీసుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి. కార్బొహైడ్రేట్ల జీర్ణక్రియ, శోషణ నెమ్మదిగా జరిగేలా చేయడం ద్వారా రోజంతా స్థిరమైన శక్తిని అందించడంలో ఇది ఉపయోగపడుతుంది. రోజువారీ ప్రోటీన్‌ను మూడు ప్రధాన భోజనాల్లో సమానంగా పంచుకోవడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రోటీన్ శరీరంలోని కండరాల నిర్మాణం, నిర్వహణకు ఎంతో అవసరం. రోజంతా తగినంత ప్రోటీన్ అందడం వల్ల కండరాల ప్రోటీన్ సంశ్లేషణకు మద్దతు లభిస్తుంది. ముఖ్యంగా శారీరకంగా చురుకుగా ఉండేవారు, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టేవారు తమ ఆహారంలో తగినంత ప్రోటీన్ ఉండేలా చూసుకోవడం అవసరం. ప్రోటీన్ బార్ ద్వారా 30 గ్రాముల ప్రోటీన్ శరీరానికి అందుతుంది. అయితే అదే మొత్తంలో ప్రోటీన్‌ను పోషక విలువలు కలిగిన సమతుల్య అల్పాహారం ద్వారా తీసుకోవడం మరింత మంచిదిగా పరిగణిస్తారు. ప్రోటీన్‌తో పాటు ఫైబర్, కాంప్లెక్స్ కార్బొహైడ్రేట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోబయోటిక్స్ వంటి ఇతర పోషకాలు కూడా శరీరానికి అవసరం. ఈ పోషకాలన్నీ కలిగిన అల్పాహారం కేవలం ప్రోటీన్ బార్ కంటే మెరుగైన పోషక విలువలను అందిస్తుంది. అయితే ప్రయాణాల్లో లేదా ఉదయం సమయం తక్కువగా ఉన్నప్పుడు ప్రోటీన్ బార్లు సౌకర్యవంతమైన ఎంపికగా ఉపయోగపడతాయి. చుట్టుపక్కల ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులో లేని సందర్భాల్లో వీటిని తీసుకోవడం ఉపయోగకరంగా ఉంటుంది. అయితే వీటిని ప్రతిరోజూ పూర్తి భోజనానికి ప్రత్యామ్నాయంగా ఉపయోగించడం మంచిది కాదు. ప్రతి ప్రోటీన్ బార్ ఆరోగ్యకరమైనదే అని భావించకూడదు. కొన్ని ప్రోటీన్ బార్లలో అదనపు చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు, తక్కువ ఫైబర్, అధికంగా ప్రాసెస్ చేసిన పదార్థాలు ఉంటాయి. దీంతో బార్‌లో ప్రోటీన్ ఎక్కువగా ఉన్నప్పటికీ మొత్తం పోషక విలువ తగ్గే అవకాశం ఉంటుంది. అయితే కొన్ని ఉత్పత్తుల్లో అధిక కేలరీలు ఉంటాయి. అందువల్ల ప్రోటీన్ బార్ కొనుగోలు చేసే ముందు దాని లేబుల్‌ను పరిశీలించడం ముఖ్యం. ఒక్కో బార్‌లో కనీసం 15 నుంచి 20 గ్రాముల ప్రోటీన్ ఉండటం, అదనపు చక్కెర తక్కువగా ఉండటం, ఫైబర్ అధికంగా ఉండటం, వీలైనంత వరకు సంపూర్ణ ఆహార పదార్థాలతో తయారై ఉండటం వంటి అంశాలను గమనించాలి. అలాగే మొత్తం కేలరీల పరిమాణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ప్రోటీన్ బార్‌కు బదులుగా గుడ్లు, సంపూర్ణ ధాన్యాలతో చేసిన టోస్ట్, గ్రీక్ యోగర్ట్‌తోపాటు నట్స్, పనీర్, కూరగాయల చిల్లా, టోఫు స్క్రాంబుల్, పాలు-ఓట్స్‌తో పాటు విత్తనాలు వంటి అనేక పోషక విలువలు కలిగిన అల్పాహారాలను తీసుకోవచ్చు. ఇవి ప్రోటీన్‌తోపాటు ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు వంటి ఇతర పోషకాలను కూడా అందిస్తాయి.



# జుట్టు రాలడం సమస్యతో బాధపతున్నారా..?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

జుట్టు రాలడం సమస్యతో బాధపడేవారు తరచూ హెయిర్ స్పా వంటి సౌందర్య చికిత్సలను ఆశ్రయిస్తుంటారు. జుట్టుకు పోషణ అందించడం, మూలాలను బలోపేతం చేయడం, రక్త ప్రసరణ మెరుగుపరచడం, జుట్టు రాలడాన్ని తగ్గించడం వంటి ప్రయోజనాలు హెయిర్ స్పా వల్ల కలుగుతాయని ప్రచారం జరుగుతోంది. అయితే హెయిర్ స్పా నిజంగా జుట్టు రాలడాన్ని ఆపగలదా అనే ప్రశ్నకు సమాధానం సాధారణంగా లేదు అనే చెప్పాలి. సాధారణ హెయిర్ స్పా ప్రధానంగా జుట్టును శుభ్రపరచడం, కండిషనింగ్ చేయడం, జుట్టు మృదువుగా, మెరుపుగా కనిపించేలా చేయడం వంటి సౌందర్య ప్రయోజనాల కోసం చేస్తారు. సాధారణ హెయిర్ స్పాలో షాంపూతో జుట్టును శుభ్రం చేయడం, కండిషనింగ్ మాస్క్ లేదా క్రీమ్ వేయడం, తలకు మసాజ్ చేయడం, ఆవిరి లేదా వేడి చికిత్స ఇవ్వడం, చివరగా జుట్టును కడిగి కండిషనింగ్ చేయడం, ఆరబెట్టడం లేదా స్టైలింగ్ చేయడం వంటి ప్రక్రియలు ఉంటాయి. పొడిబారిన, రసాయనాల వల్ల దెబ్బతిన్న జుట్టును ఇవి మృదువుగా, సులభంగా దువ్వుకునేలా చేస్తాయి. జుట్టు విరిగిపోవడం తగ్గితే, జుట్టు రాలడం కూడా తగ్గినట్లు కనిపిస్తుంది. అయితే జుట్టు రాలడం, జుట్టు విరిగిపోవడం రెండూ ఒకటే కావు. జుట్టు రాలడం అంటే జుట్టు కుదురు నుంచి బయటకు రావడం. జుట్టు విరిగిపోవడం అంటే జుట్టు పొడవులోని ఏదో ఒక భాగంలో వెంట్రుక తెగిపోవడం. కండిషనింగ్ వంటి చికిత్సలు జుట్టు విరిగిపోవడాన్ని కొంతవరకు తగ్గిస్తాయి. కానీ జుట్టు కుదుర్ల నుంచి రాలిపోవడానికి కారణమయ్యే సమస్యను అవి తప్పనిసరిగా పరిష్కరించవు. జుట్టు రాలడానికి అనేక వైద్యపరమైన కారణాలు ఉంటాయి. ఆండ్రోజెనెటిక్ అలోపేషియా, థైరాయిడ్ సమస్యలు, పోషకాహార లోపాలు, హార్మోన్లలో మార్పులు, అనారోగ్యం, ఒత్తిడి, కొన్ని మందుల వాడకం వంటి కారణాల వల్ల జుట్టు రాలుతుంది. కాబట్టి కేవలం సౌందర్య చికిత్సతో ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించడం సాధ్యం కాదు. హెయిర్ స్పా వల్ల తక్షణంగా కనిపించే ప్రయోజనాలు ప్రధానంగా సౌందర్యపరమైనవే. జుట్టు మృదువుగా, మెరుస్తూ, చిక్కులు లేకుండా, సులభంగా నిర్వహించుకునేలా మారుతుంది. తలకు చేసే మసాజ్ కొంత విశ్రాంతిని కూడా కలిగిస్తుంది. అయితే తలకు మసాజ్ చేయడం వల్ల జుట్టు మందం పెరుగుతుందని సూచించే పరిమిత పరిశోధనలు ఉన్నప్పటికీ, హెయిర్ స్పా సాధారణ జుట్టు రాలడాన్ని చికిత్స చేస్తుందని నిర్ధారించే బలమైన ఆధారాలు లేవు. జుట్టు పొడిబారడం, పెళుసుగా మారడం, చిక్కులు పడటం, తరచూ రంగులు వేయడం, బ్లీచింగ్, వేడి పరికరాలతో స్టైలింగ్ చేయడం లేదా స్ట్రెయిటెనింగ్ చేయడం వంటి కారణాలతో జుట్టు దెబ్బతింటే కండిషనింగ్ చికిత్సలు కొంత ప్రయోజనం ఇస్తాయి. ఇవి జుట్టుకు కలిగే యాంత్రిక నష్టాన్ని, తద్వారా జుట్టు విరిగిపోవడాన్ని తగ్గిస్తాయి. కానీ జుట్టు కుదుర్ల నుంచి ఎక్కువగా రాలిపోవడం, పాపిడి వెడల్పు పెరగడం, నుదుటి భాగంలో జుట్టు తగ్గడం, బట్టతల మచ్చలు ఏర్పడటం లేదా జుట్టు క్రమంగా పలుచబడటం వంటి లక్షణాలు ఉంటే హెయిర్ స్పా అసలు సమస్యను పరిష్కరించదు.

హెయిర్ స్పా ఉత్పత్తుల్లో రసాయనాలు ఉంటాయా అనే విషయంలో కూడా జాగ్రత్త అవసరం. రసాయనాలు లేవు అనే ప్రచారాన్ని పూర్తిగా నమ్మకూడదు. నీరు, నూనెలు, మొక్కల నుంచి తీసిన పదార్థాలు, ప్రోటీన్లు కూడా రసాయనాలే. ఏ పదార్థాలు ఉన్నాయి, వాటి మోతాదు ఎంత, ఎలా ఉపయోగిస్తున్నారు అనేదే ముఖ్యమైన విషయం. హెయిర్ స్పా ఉత్పత్తుల్లో సోడియం లారెత్ సల్ఫేట్ వంటి శుభ్రపరిచే పదార్థాలు, కండిషనింగ్ పదార్థాలు, సిలికోన్లు, సువాసనలు, సంరక్షణ పదార్థాలు, ఇతర సౌందర్య పదార్థాలు ఉంటాయి. కొంతమందిలో ఇవి తలపై మంట, చికాకు లేదా అలర్జీ వంటి సమస్యలకు కారణం అవుతాయి. ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారు ఉపయోగించే ఉత్పత్తుల గురించి తెలుసుకోవడం అవసరం. అయితే సాధారణ కండిషనింగ్ హెయిర్ స్పా, జుట్టు స్ట్రెయిటెనింగ్, రిలాక్సింగ్, పెర్మింగ్ లేదా కలరింగ్ వంటి రసాయన చికిత్సలతో కూడిన సేవలు ఒకేలా ఉండవు. ఇటువంటి రసాయన ప్రక్రియలు జుట్టు నిర్మాణాన్ని మార్చుతాయి. బ్లీచింగ్, హెయిర్ డై, స్ట్రెయిటెనింగ్ వంటి చికిత్సలను తరచూ చేయడం వల్ల జుట్టు నిర్మాణం దెబ్బతినే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. భారత్‌లో హెయిర్ స్పా ధరకు ఒకే రకమైన నిర్ణీత రేటు లేదు. నగరం, సెలూన్, జుట్టు పొడవు, జుట్టు సాంద్రత, ఉపయోగించే ఉత్పత్తుల బ్రాండ్, ఆవిరి, ప్రత్యేక మాస్క్‌లు, ఆంప్యూల్స్ వంటి అదనపు సేవలను బట్టి ధర మారుతుంది. సాధారణ హెయిర్ స్పాకు సుమారు రూ.800 నుంచి రూ.1,500 వరకు, ప్రీమియం చికిత్సలకు రూ.2వేల నుంచి రూ.3,500 లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు అవుతుంది. అయితే ప్రాంతం, సెలూన్‌ను బట్టి ధరల్లో గణనీయమైన తేడా ఉంటుంది. హెయిర్ స్పా బుక్ చేసుకునే ముందు ఆ ధరలో ఏ సేవలు ఉన్నాయో తెలుసుకోవడం మంచిది. తక్కువ ధరగా కనిపించే ప్యాకేజీలో ప్రాథమిక చికిత్స మాత్రమే ఉంటుంది. సీరమ్, ఆంప్యూల్, ప్రత్యేక మాస్క్, బ్లో డ్రై వంటి అదనపు సేవలను తీసుకుంటే చివరి బిల్లు పెరుగుతుంది. అంతేకాదు, ఎక్కువ ధర ఉన్న యాంటీ హెయిర్ ఫాల్ స్పా నే జుట్టు రాలడానికి అత్యంత ప్రభావవంతమైన చికిత్స అని భావించకూడదు. వైద్యపరమైన జుట్టు రాలడానికి కారణాన్ని గుర్తించి చికిత్స చేయడానికి హెయిర్ స్పా ప్రత్యామ్నాయం కాదు.

**ఈ లక్షణాలు కనిపిస్తే..**

జుట్టు అకస్మాత్తుగా లేదా వేగంగా రాలడం ప్రారంభమైతే, తలపై బట్టతల మచ్చలు ఏర్పడితే, తల చర్మంపై ఎర్రదనం, పొట్టు, నొప్పి లేదా తీవ్రమైన దురద ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలాగే పాపిడి వెడల్పు పెరగడం, నుదుటి వెంట్రుకలు తగ్గడం, నెలల తరబడి జుట్టు రాలడం కొనసాగడం వంటి లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేయకూడదు. అలసట, బరువులో మార్పులు, రుతుక్రమంలో మార్పులు వంటి ఇతర శారీరక లక్షణాలతో పాటు జుట్టు రాలడం ఉంటే కూడా వైద్య సలహా తీసుకోవాలి. జుట్టు రాలడానికి కారణాన్ని బట్టి వైద్యుడు తల చర్మం, జుట్టు కుదుర్లను పరిశీలించి అవసరమైతే రక్త పరీక్షలు లేదా ఇతర పరీక్షలు సూచిస్తారు. ఆండ్రోజెనెటిక్ అలోపేషియాకు ఒక రకమైన వైద్య చికిత్స అవసరం అవుతుంది. పోషకాహార లోపాలు, థైరాయిడ్ సమస్యలు, వాపు లేదా తాత్కాలికంగా జుట్టు రాలడం వంటి సమస్యలకు వేర్వేరు చికిత్సా విధానాలు అవసరమవుతాయి. హెయిర్ స్పా జుట్టు సంరక్షణలో ఉపయోగపడుతుంది కానీ జుట్టు రాలడానికి ఇది చికిత్స కాదు. దెబ్బతిన్న జుట్టుకు తేమ అందించడం, జుట్టును సులభంగా నిర్వహించుకునేలా చేయడం, విరిగిపోవడాన్ని తగ్గించడం వంటి ప్రయోజనాలు ఉంటాయి. నిజంగా జుట్టు కుదుర్ల నుంచి జుట్టు రాలుతున్నట్లయితే ఖరీదైన హెయిర్ స్పా చేయించుకునే ముందు అసలు కారణాన్ని గుర్తించడం ముఖ్యం. హెయిర్ స్పా చేయించుకోవాలని నిర్ణయించుకుంటే ఉపయోగించే ఉత్పత్తుల పేర్లు, వాటిలోని పదార్థాల వివరాలు తెలుసుకోవడం, అధిక వేడి లేదా గట్టిగా మసాజ్ చేయడాన్ని నివారించడం, తల చర్మంపై సున్నితత్వం లేదా అలర్జీలు ఉంటే ముందుగానే తెలియజేయడం మంచిది.





శరీరంలో హిమోగ్లోబిన్ తయారవ్వడానికి

# ఐరన్ ఎంతో అవసరం

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

శరీరంలో హిమోగ్లోబిన్ తయారవ్వడానికి ఐరన్ ఎంతో అవసరమైన పోషకం. శరీరానికి తగినంత ఐరన్ అందకపోయినా, అందిన ఐరన్ సరిగ్గా శోషించకపోయినా ఐరన్ లోపం, రక్తహీనత వంటి సమస్యలు ఏర్పడతాయి. దీంతో తరచూ అలసట, నీరసం, తల తిరగడం, శారీరక శ్రమ చేసినప్పుడు త్వరగా అలసిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తక్కువ ఖర్చుతో ఐరన్ అందించే ఆహారాల కోసం చూస్తున్నవారికి మునగ ఆకులు, మసూర్ పప్పు వంటి వాటిని ఆహారంలో చేర్చుకోవాలి. అయితే ఐరన్ అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం మాత్రమే సరిపోదు. అందులోని ఐరన్‌ను శరీరం ఎంతమేర శోషించుకుంటుందనేది కూడా ముఖ్యమే. మొక్కల ఆధారిత ఆహారాల్లో ప్రధానంగా నాన్-హీమ్ ఐరన్ ఉంటుంది. ఇది మాంసాహార ఆహారాల్లో లభించే హీమ్ ఐరన్‌తో పోలిస్తే శరీరంలో తక్కువగా శోషణకు గురవుతుంది. అందుకే కేవలం ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహారాన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల రక్తంలో ఐరన్ స్థాయిలు తప్పనిసరిగా పెరుగుతాయని చెప్పలేమని నిపుణులు చెబుతున్నారు. మునగ ఆకులు, మసూర్ పప్పు వంటి చవకైన ఆహారాలు ఐరన్‌ను అందించగలిగినా, వాటిని సరైన ఆహారాలతో కలిపి తీసుకోవడం ద్వారా శరీరానికి మరింత ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది. నాన్-హీమ్ ఐరన్ శోషణను మెరుగుపరచడానికి విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలను ఐరన్ ఉన్న పదార్థాలతో కలిపి తీసుకోవడం సులభమైన మార్గాల్లో ఒకటి. నిమ్మకాయ, ఉసిరికాయ, జామపండు, నారింజ, టమాటా వంటి వాటిలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఉదాహరణకు మసూర్ పప్పు లేదా మునగ ఆకులతో చేసిన వంటకంలో కొద్దిగా నిమ్మరసం కలపడం, లేదా ఆహారంతో పాటు విటమిన్ సి అధికంగా ఉండే పండ్లను తీసుకోవడం ద్వారా ఐరన్ శోషణకు సహాయపడతాయి. అయితే ఐరన్ అధికంగా ఉండే భోజనంతో పాటు టీ లేదా కాఫీ తీసుకోవడం మాత్రం తగ్గించాలి. టీ, కాఫీలో ఉండే కొన్ని సమ్మేళనాలు ముఖ్యంగా మొక్కల నుంచి లభించే నాన్-హీమ్ ఐరన్ శోషణకు ఆటంకం కలిగిస్తాయి. కాబట్టి ఐరన్ ఉన్న ప్రధాన భోజనానికి దగ్గరగా టీ, కాఫీ తాగకుండా ఉండటం మంచిది. రక్తకణాల ఆరోగ్యానికి ఐరన్ ఒక్కటే సరిపోదు. శరీరానికి తగినంత ప్రోటీన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12తో పాటు ఇతర ముఖ్యమైన పోషకాలు కూడా అవసరం. ముఖ్యంగా ఎర్ర రక్తకణాల తయారీ, వాటి పనితీరు సక్రమంగా ఉండేందుకు వివిధ రకాల పోషకాలు అవసరమవుతాయి. అందువల్ల పప్పులు, కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు, పాలు లేదా ఇతర అనుకూలమైన ప్రోటీన్ వనరులతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం ముఖ్యం. మునగ ఆకులు, మసూర్ పప్పు వంటి ఆహారాలు ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా ఐరన్‌ను అందించడంలో సహాయపడతాయి. అయితే ఇప్పటికే రక్తహీనత ఉన్నవారు వీటినే చికిత్సగా భావించకూడదు. ఐరన్ లోపానికి ఆహారంలో ఐరన్ తక్కువగా ఉండటం ఒక్కటే కారణం కాదు. శరీరం ఐరన్‌ను సరిగ్గా శోషించుకోకపోవడం లేదా ఎక్కడైనా రక్తస్రావం జరగడం వంటి ఇతర కారణాల వల్ల కూడా ఐరన్ లోపం ఏర్పడుతుంది. ఐరన్ లోపం పదేపదే రావడం లేదా కారణం తెలియకుండా కొనసాగడం కనిపిస్తే జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలను కూడా పరిశీలించాల్సి ఉంటుంది. గ్యాస్ట్రైటిస్, సీలియాక్ వ్యాధి, ఇన్‌ఫ్లమేటరీ బవెల్ డిసీజ్, పెప్టిక్ అల్సర్ లేదా జీర్ణవ్యవస్థలో దీర్ఘకాలిక రక్తస్రావం వంటి సమస్యలు ఐరన్ లోపానికి కారణమయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల రక్తంలో ఐరన్ స్థాయిలు తరచూ తగ్గుతున్నప్పుడు కేవలం ఐరన్ ఉన్న ఆహారం తినడం మీదే ఆధారపడకుండా అసలు కారణాన్ని గుర్తించడం అవసరం. ఆహారం శరీరానికి అవసరమైన పోషకాలను అందించి రక్తహీనత నుంచి కోలుకునే ప్రక్రియకు సహాయపడుతుంది. అయితే తీవ్రమైన లేదా ఇప్పటికే నిర్ధారణ అయిన రక్తహీనత ఉన్నప్పుడు ఆహారంలో మార్పులు చేయడం మాత్రమే సరిపోదు. హిమోగ్లోబిన్ లేదా ఫెరిటిన్ స్థాయిలు గణనీయంగా తగ్గిన సందర్భాల్లో ఐరన్ సప్లిమెంట్లు అవసరమయ్యే అవకాశం ఉంది. రక్త పరీక్షల ఫలితాలు, ఐరన్ లోపం తీవ్రత, దానికి కారణం, వ్యక్తి మొత్తం ఆరోగ్య పరిస్థితిని బట్టి చికిత్స నిర్ణయించాలి. అందువల్ల వైద్యుల సలహా లేకుండా ఐరన్ సప్లిమెంట్లను స్వయంగా తీసుకోవడం మంచిది కాదు. ఆహారం ద్వారా ఐరన్‌ను మెరుగ్గా పొందాలనుకునే వారు మునగ ఆకులు, మసూర్ పప్పు వంటి పదార్థాలకు నిమ్మకాయ లేదా టమాటాను జోడించాలి. భోజనంలో ఉసిరికాయ, జామపండు లేదా నారింజ వంటి విటమిన్ సి ఉన్న పండ్లను చేర్చుకోవచ్చు. ఐరన్ అధికంగా ఉన్న భోజనంతోపాటు వెంటనే టీ లేదా కాఫీ తీసుకోకుండా ఉండటం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. అదే సమయంలో ప్రోటీన్, ఫోలేట్, విటమిన్ బి12 వంటి ఇతర పోషకాలు కూడా ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. మునగ ఆకులు, మసూర్ పప్పుతో తయారు చేసిన సూప్ వంటి వంటకాలు సమతుల్య ఆహారంలో మంచి పోషకాహారంగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా వీటితోపాటు విటమిన్ సి ఉన్న పదార్థాలను తీసుకుంటే ఐరన్ శోషణకు సహాయపడతాయి. అయితే తీవ్రమైన, పదేపదే వచ్చే లేదా కారణం తెలియని ఐరన్ లోపం ఉన్నప్పుడు కేవలం ఆహారంతోనే సమస్యను పరిష్కరించుకోవాలని ప్రయత్నించకూడదు. అవసరమైన పరీక్షలు చేయించుకుని, ఐరన్ లోపానికి అసలు కారణాన్ని గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం చాలా ముఖ్యం.